APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



ఆర్టీసీ ఉద్యోగులకు సంస్థ షాక్ 2లో

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు
96765 49223
నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | గురువారం | 19 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 191 | పేజీలు : 12 | వెల : 5/-

# లక్షన్నర కోట్లు మూసి!

## మూసీ ప్రక్షాళన పేరిట కాంగ్రెస్ దోపిడీ

- డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా
- మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం
- పేదల ఇళ్లు కూల్చివేత దారుణం
- బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత
- అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు..లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం

మిగతా 2వ పేజీలో...



# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

- రాజ్యసభ ఓ ఓ పెన్ యూనివర్సిటీ
- సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
- రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ
- మాతో ప్రేమాయణం.. మోడీతో అనుబంధం
- దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు. రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన

మిగతా 2వ పేజీలో...



## మక్కలు మార్కెట్లోకి వచ్చినా కొనుగోళ్లు ఏవీ

ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం.. గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన

### వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక

మిగతా 2వ పేజీలో...

# చేసింది.. చేసేది చెప్పించాం

- గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం
- తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం
- సూచనలిచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- గవర్నర్ ధన్యవాద తీర్మానంపై సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం



**హైదరాబాద్, నీలగిరివార్త :**
గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించా మని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన

మిగతా 2వ పేజీలో...

# బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయించాలి

- ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి
- అసెంబ్లీలో మాజీమంత్రి తలసాని

**హైదరాబాద్, నీలగిరివార్త :**
జనాభా లో 50 శాతం ఉన్న బీసీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్లు కేటాయించా లని మాజీమంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభు త్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండు బడ్జెట్‌లు అయిపోయాయని అన్నా రు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్ల వరకు ఉన్నాయని, వెం టనే వాటిని ప్రభుత్వం చెల్లించాలని కోరా రు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కారణంగా అనేకమంది విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారని చెప్పారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ విద్యార్థు లకు ఆర్థిక సహాయం అందించేందుకు జ్యోతిరావు పూలే ఓవర్సీస్

మిగతా 2వ పేజీలో...






# ఢిల్లీలో అగ్నిప్రమాదం

- 9మంది మృతి.. పలువురికి గాయాలు
- నాలుగు అంతస్థుల భవనంలో ఘటన
- అగ్నికి ఆహుతి అయిన భవనం

2లో

ఎస్ఐ భార్య ఆత్మహత్య

# రాష్ట్రం సిగలో మరో మణిహారం

- 22న నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రైతు ఉత్సవాలకు ముస్తాబవుతున్న నర్మెట్ట
- నేడు ప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్
- 22 వరకు రైతు ఉత్సవం



**హైదరాబాద్, నీలగిరివార్త :**
రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం

మిగతా 2వ పేజీలో...



నీలగిరి వార్త

గురువారం
19 మార్చి 2026

## కాంగ్రెస్ సర్కార్‌ను ఆడిస్తున్న అధికారులు

**మీడియా చిట్‌చాట్‌లో కేటీఆర్ విమర్శలు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

## ఢిల్లీలో అగ్నిప్రమాదం

- 9మంది మృతి.. పలువురికి గాయాలు
- నాలుగు అంతస్థుల భవనంలో ఘటన
- అగ్నికి ఆహుతి అయిన భవనం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
ఢిల్లీలోని పాలెంలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. రామ్ చౌక్ మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్‌ఫ్లోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫ్లోర్లలో ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో,



మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ఫైర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

## దమ్ముంటే ఎన్‌కౌంటర్ చేయండి

**పోలీసులకు సవాల్.. ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ హతం**

**పాట్నా:** తనను ఎన్‌కౌంటర్ చేసేందుకు ప్లేసు, టైం చెప్పాలంటూ ఒక గ్యాంగ్‌స్టర్ పోలీసులకు సవాల్ విసిరాడు. తర్వాత పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఈ ఘటన బిహార్‌లోని చంపారణ్ జిల్లా మోతిహరి పట్టణ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ప్రాంతంలో కుందన్ ఠాకూర్ కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్ అనేక నేరాలకు పాల్పడ్డాడు. దీంతో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. కొంతకాలంగా ఠాకూర్, అతడి గ్యాంగ్ అజ్ఞాతంలో ఉన్నారు. ఇటీవల ఠాకూర్ పోలీసులకు సవాల్ విసిరాడు. తనను పట్టుకునేందుకు ఎంత మంది పోలీసులు వచ్చినా వారి అంతుచూస్తానని, దమ్ముంటే ప్లేస్, టైం చెప్పాలంటూ సవాల్ విసిరాడు. తనను ఎన్‌కౌంటర్ చేయాలనుకుంటే ఎందరో పోలీసుల ప్రాణాలు పోతాయని హెచ్చరించాడు. ఇది హెచ్చరిక కాదని, సలహా మాత్రమే అని చెప్పుకొచ్చాడు. అయితే, అప్పటికే అతడి కదలికలపై నిఘా పెట్టిన పోలీసులకు తగిన సమాచారం అందింది. ఠాకూర్, అతడి అనుచరులు ఉన్న ప్రదేశం గురించి సమాచారం అందుకున్న ప్రత్యేక బృందం ఆ ప్రదేశాన్ని చుట్టుముట్టింది. ఈ క్రమంలో ఠాకూర్ గ్యాంగ్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. దీంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఇరుపక్షాల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక ఎస్టీఎఫ్ జవాన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఠాకూర్‌తోపాటు మరో ఇద్దరు క్రిమినల్స్ కూడా హతమయ్యారు.

## బడ్జెట్‌లో బిసిలకు 50శాతం కేటాయించాలి

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని, ఆ పథకం కింద అర్హులైన విద్యార్థులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పెడితే చట్టబద్ధత రాదని, కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరుకాక పోవడం బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు సంస్థ షాక్

**ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు**

**హైదరాబాద్, నీలగిరివార్త:** ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్‌ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. గతంలో ఈ స్కామ్ ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేవారు.

## ఎస్ఐ భార్య ఆత్మహత్య

**కరీంనగర్, నీలగిరివార్త :** కరీనంగర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కరీంనగర్ టూ టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. విషపూరితమైన గన్నేరు పప్పు తినడంతో తీవ్ర అస్వస్థతకు గురైన దివ్యను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, చంద్రశేఖర్, దివ్య దంపతులకు ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. దివ్య ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ సిఎస్ పదవీకాలం పొడిగింపు



**హైదరాబాద్, నీలగిరివార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పదవీ కాలం పొడిగింపుపై గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన సర్వీసును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ఉత్తర్వులు అందాయి. తాజా పొడిగింపుతో రామకృష్ణారావు జూన్ నెలాఖరు వరకు తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. వాస్తవానికి రామకృష్ణారావు గతేడాది ఆగస్టు 31నే పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే.. రాష్ట్రంలో పాలనాపరమైన అవసరాలు, కీలక ప్రాజెక్టుల అమలు దృష్ట్యా ఆయన సేవలు మరికొంత కాలం అవసరమని భావించిన ప్రభుత్వం, గతంలోనే ఏడు నెలల పొడిగింపు కోరింది. ఆ గడువు ఈ ఏడాది మార్చి 31తో ముగియనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కేంద్రానికి విన్నవించగా, సానుకూల స్పందన లభించింది.

## సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆత్మహత్య

**నాగర్ కర్నూల్, నీలగిరివార్త :** మండలంలోని వనపట్ల గ్రామానికి చెందిన నాగర్ కర్నూల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి(60) ఆత్మహత్య చేసుకున్నారు. బుధవారం భార్య, కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో తన కంకర క్రషర్ వద్ద ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన భార్య గమనించి కొల్లాపూర్ చౌరస్తాలోని గాయత్రి హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.అనంతరం మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ రెడ్డి గతంలో నాగర్ కర్నూల్ వైస్ ఎంపీపీగా పనిచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగిల్ విండోగా బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం పదవి ముగిసిపోయే వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

మొదటిపేజీ తరువాయి..

ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విభేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ పక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు.





'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

## లక్షన్నర కోట్లు మూసి!

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును ఎన్ని దశల్లో అమలు చేస్తారు, ఎంత భూసేకరణ జరుగుతుంది, ఎన్ని ఇళ్లు కూల్చివేస్తారు అనే విషయాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గెజిట్ ప్రకారం 10,000 పైగా ఇళ్లు కూల్చివేతకు గురవుతాయని, 3,260 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. బఫర్ జోన్‌ను విస్తరించామని స్థానిక ఆర్డీవో చెబుతున్నారని, అసలు బఫర్ జోన్ ఎంత వరకు పెంచారో, దానికి ప్రమాణాలు ఏమిటో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్ట్ పేరిట ప్రజల ఆస్తులు, ఇళ్లు, జీవనోపాధిపై దెబ్బతీసే చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, పారదర్శకత లేకుండా తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉందా లేదా అన్న విషయానికే స్పష్టమైన సమాధానం లేదని విమర్శించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ సైతం డీపీఆర్ లేదని చెబుతున్నారని తెలిపారు. ఎన్ని ఇళ్లు కూల్చివేస్తున్నారు అనే విషయానికీ ప్రభుత్వం సరైన వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ÷వ్ స్టార్ హోటళ్లలో ప్రజెంటేషన్లు చేయకుండా, బాధితులతో ప్రజల మధ్యే ప్రజెంటేషన్ ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కారణంగానే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ హాజరుకాలేదని స్పష్టం చేశారు. మూసీ నదిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ ప్రజల పేరుతో





భారీ ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేయాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వం వద్ద డీపీఆర్ ఉంటే వెంటనే సభలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అని చెప్పి, ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హనుమాన్ నగర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అస్పష్టతకు నిదర్శనమని విమర్శించారు. మొదట 1,400 ఇళ్లు కూల్చివేసామని చెప్పి, ప్రస్తుతం 10,000 ఇళ్లకు పైగా నోటీసులు ఇవ్వడం ఎలా జరిగిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో సొంత జిల్లాలోనే ఇళ్లు కూల్చివేస్తున్నా ఉప ముఖ్యమంత్రికి కనీస సమాచారం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, సరైన ప్రణాళిక లేదని, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్ డీపీఆర్ తయారీని 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి అప్పగించారని, ఈ కంపెనీని సింగపూర్, పాకిస్తాన్, భారతదేశంలోని అనేక సంస్థలు బ్యాన్ చేశాయని తెలిపారు. గతంలో ఇదే అసెంబ్లీలో డీపీఆర్ తయారీకి కనీసం 18 నెలలు పడుతుందని చెప్పి, ఇప్పుడు కేవలం రెండు నెలల్లో డీపీఆర్ సిద్ధమైందని చెబుతుండటం అనుమానాస్పదమని అన్నారు. రెండు నెలల్లో అద్భుతంగా డీపీఆర్ తయారు చేసి ఉంటే, దాన్ని ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణం ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి శ్రీధర్ బాబు సభలో చెప్పారని, కానీ బ్యాంక్ అధికారులను సంప్రదించగా జనవరి 23 నాటికి ఎలాంటి డీపీఆర్ తమకు అందలేదని, కాబట్టి రుణంపై ఎలాంటి అంగీకారం లేదని స్పష్టం చేశారని తెలిపారు. మార్చి 11న కూడా అదే విషయాన్ని ఏడీబీ మరోసారి స్పష్టం చేసిందని అన్నారు. ప్రభుత్వం తన సమాచారాన్ని సరిదిద్దుకోవాలి లేదా కావాలనే ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నదా అనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## మక్కల కొనుగోళ్లు ఏవీ

మొదటిపేజీ తరువాయి..

ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బ్జడెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు.

## చేసింది.. చేసేది చెప్పించాం

మొదటిపేజీ తరువాయి..

బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతీపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

## అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

**అమరావతి, నీలగిరివార్త :**

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధా నం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు.

## రాష్ట్రం సిగలో మరో మణిహారం

మొదటిపేజీ తరువాయి..

ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్‌పిఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త


గురువారం
19.03.2026

# గోగువారిగూడెం గ్రామ ప్రజలకుప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

- బిఆర్ ఎస్ నాయకులు సంక్రాంతి లక్ష్మారావు

**నీలగిరి వార్త/ మార్చి 19/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**




గోగువారిగూడెం గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ నాయకులు సంక్రాంతి లక్ష్మారావు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఉగాది నుండే నూతన సంవత్సరం ఆరంభమవుతుందని, తమ వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాది నుండే ప్రారంభించుకుంటారని అన్నారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన పేర్కొన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని సంక్రాంతి లక్ష్మారావు ఆశించారు

# మునగాల మండలప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

- ఈ పరాభవ నామ సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలి..
- అన్ని రంగాల ప్రజల అశలు చిగురించి.. ప్రతిఇంటా సిరులు పండాలి..
- మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 18**

మునగాల:ఈ పరాభవ నామ సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల ప్రజల అశలు చిగురించి.. ప్రతిఇంటా సిరులు పండాలని కోరారు. తెలుగు వారి కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై.. వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు.. ఉగాది గొప్ప పర్వదినం అని తెలిపారు. షడ్రురుచుల వలె అన్ని రంగాల ప్రజలు కలిసిమెలసి ఐక్యతతో ముందుకు సాగాలని.. ప్రకృతి అనుకూలించి రైతులతో పాటు ఉద్యోగ వ్యాపార అన్నిరంగాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# కళాభారతిలో మెడికల్ విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం లో


## ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కళాభారతిలో నిర్వహించిన మెడికల్ కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ పూర్తి చేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, వారికి మెమెంటోలు అందజేశారు.కార్యక్రమంలో ప్రసంగించిన షబ్బీర్ అలీ, వైద్య విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ రోజు మీ జీవితంలో ఒక కీలక మైలురాయి. మీరు సాధించిన విజయం మీ కుటుంబ సభ్యులు, గురువులు మరియు కామారెడ్డి జిల్లాకు గర్వకారణం అని పేర్కొన్నారు.డాక్టర్ అంటేనే ప్రజలకు కనిపించే దైవం. రోగి బాధలో ఉన్నప్పుడు అతనికి ముందుగా కనిపించేది డాక్టర్ ముఖమే. కాబట్టి మీరు కేవలం ఉద్యోగం చేయడం కాదు, సమాజానికి సేవ చేసే మహోన్నత వృత్తిలోకి అడుగుపెడుతున్నారు అని అన్నారు.వైద్యులు తమ వృత్తిలో సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని, పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. "ఒక చిరునవ్వుతో ఇచ్చే సేవ, ఒక మంచి మాటతో ఇచ్చే ధైర్యం అనేక ప్రాణాలను కాపాడగలవు" అని అన్నారు.కామారెడ్డిలో చదివిన విద్యార్థులు ప్రపంచస్థాయికి ఎదగగల సామర్థ్యం కలవారని, తమ ప్రతిభతో జిల్లాకు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానికంగా ప్రాక్టీస్ చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ నాగేశ్వరరావును ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అలాగే వైద్య విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉండాలని, వైద్య శాస్త్రంలో మారుతున్న పరిజ్ఞానాన్ని అలవరచుకోవడం అవసరమని తెలిపారు .తల్లిదండ్రుల త్యాగాలు, గురువుల మార్గదర్శకత్వాన్ని మరువకుండా, వారికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యాబోధన చేసిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, వారి కృషి వల్లే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు.ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా వైద్య విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక సౌకర్యాలు మరియు సంక్షేమ పథకాలను అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, వారు చదివిన కళాశాల పేరు దేశవ్యాప్తంగా వినిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వాల్య రాథోడ్, మున్సిపల్ చైర్మన్ ఉమాశ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పాత రాజు, సుతారి రమేష్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఐరేనీ సందీప్ ,గుడుగుల శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.












# రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర,

- సోదర భావంతో ఐక్యమత్యంగా ఉండాలి ఎస్పీ పిలుప
- ఎఎస్పి కామారెడ్డి మరియు పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో

ముస్లిం సోదరులకు మరియు పోలీసులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ముస్లిం సోదరులు మరియు పోలీస్ సిబ్బందికి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ముఖ్య యు జఫ్యాటీఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఐక్యమత్యంగా ఉండి, శాంతి సామరస్యాలతో జీవించాలని సూచించారు. పోలీసు వ్యవస్థలో మత సామరస్యాన్ని పెంపొందించే దిశగా పండుగలను నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు.కామారెడ్డి జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఎస్పీ తెలిపారు. ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి ముందుగానే రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, పట్టణ ఎస్హెచ్ఓ నరహరి, ఎస్ఐలు, ముస్లిం సోదరులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.కామారెడ్డి ముస్లిం సోదరుల కోసం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందు సోదరభావాన్ని ప్రతిబింబించింది.

















# “విద్య, వైద్య రంగాలకు బడ్జెట్లో సింహభాగం కేటాయింపులు చేయాలి

## - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్‌పై స్పందించారు పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ప్రతి సంవత్సరం విద్య, వైద్య రంగాలకు చాలా తక్కువ బడ్జెట్ కేటాయింపులు చేయడం వల్ల ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయని, దీనివల్ల అనగారిన వర్గాలు మరియు పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈ బడ్జెట్లో విద్య, వైద్య రంగాలకు కనీసం 30 శాతం పైగా నిధులు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా యువతకు స్వయం ఉపాధి పథకాలు అందకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు యువతను ఇక మోసం చేయకుండా రాజీవ్ యువ వికాస పథకానికి నిధులు కేటాయించి సబ్సిడీ రుణాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, రైతు కూలీలు, అసంఘటిత కార్మికులు, పంచాయతీ మరియు మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు చిన్న తరహా పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కూడా సూచించారు గత వార్షిక బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన నిధుల ఖర్చుపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరపాలని ఆయన డిమాండ్ చేశారు రాబోయే బడ్జెట్ కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా కాకుండా పేదరిక నిర్మూలనకు తోడ్పడే విధంగా ఉండాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు పేర్కొన్నారు.



# రేపాల గ్రామ భద్రత కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు





### - సీసీ కెమెరాలకు సహకరించిన దాతల కృషి మరువలేనిది

### - గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 18**

మునగాల:గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతి భద్రతలు అదుపులో ఉండడానికి సీసీ కెమెరాలు చాలా ఉపయోగకరమని రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాలతో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో గ్రామ ప్రధాన ప్రవేశ మార్గాల కూడలిలో అత్యాధునిక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గ్రామంలో మరో రెండు ప్రధాన మార్గాల వద్ద,శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద,బొడ్రాయి సెంటర్,పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బ్రహ్మారెడ్డి,గ్రామ పోలీస్ అధికారి నర్రా రవి,సీతానగరం సర్పంచ్, రేపాల గ్రామ వార్డు మెంబర్లు మేరుగు బుజ్జిరాజ్,మేరుగు ఎల్లమ్మ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ సీతారాములు,రిటైర్డ్ ఉద్యోగులు పందిరి పుల్లారెడ్డి,చిట్యాల నర్సిరెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ గంట సోమన్న,బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి రంగా, పందిరి శేషిరెడ్డి,ఎమ్మార్పీస్ గ్రామశాఖ అధ్యక్షుడు మేరుగు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు గుమ్మడి, రావులపెంట సతీష్,సోమపంగు శ్రావణ్,జంగపల్లి కృష్ణ,గ్రామ పెద్దలు,యువకుకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### - మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**



ఉగాది తెలుగు సంవత్సర ఆరంభాన్ని సూచించే ముఖ్యమైన పండుగ అని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

కొత్త ఆశలు,కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన సమయమని,ఈ సందర్భంగా రైతాంగానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ సంవత్సరం సమృద్ధిగా పంటలు పండాలని,రైతులు ఆనందంగా ఉండాలని రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారువ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేస్తూ రాష్ట్ర సకల ప్రజానీకానికి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమ ఎర్రమట్టి తరలిస్తున్న 3 టిప్పర్లు సీజ్

### - కేసు నమోదు చేసిన నవాబ్ పేట్ ఎస్సై పుండ్లిక్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

అనుమతి లేకుండా నవాబ్ పేట్ మండలం ఆర్కతల గ్రామం నుండి అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం ఉదయం మైతభ్ ఖాన్ గూడ ప్రధాన చౌరస్తా వద్ద మూడు టిప్పలను పట్టుకొని నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ అక్రమ ఎర్రమట్టి టిప్పర్లపై కేసును నమోదు చేసినట్లు ఎస్సై పుండ్లిక్ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఎర్రమట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పుండ్లిక్ హెచ్చరించారు.



# కాంగ్రెస్ ఆరుగ్యారంటీల అమలు కై బిజెపి నిరసన కార్యక్రమం, ఎమ్మార్వో కి మెమొరాండం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అవ్వడంతో తక్షణమే అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు బీజేపీ శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ నేతృత్వంలో శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్లలో నిరసనలు తెలియచేసి ఎమ్మార్వో కి మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో మదీనాగూడ డివిజన్ నుండి బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్త్ మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




# కాంగ్రెస్ ఇచిన 6 గ్యారంటీలను, 420 హామీలను వెంటనే అమలుచేయాలి

### -ఎమ్మార్వో ఆఫీస్ ముందు బీజేపీ నాయకుల నిరసన,

### ఎమ్మార్వో కు వినతిపత్రం.

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మెరకు అధికారంలోకి వచ్చి గత 2 సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలు అమలు చేయకపోగా! ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారు, రాష్ట్రం లో ఎలాంటి అభివృధి చేయకపోగా అన్ని వర్గాల ప్రజలకు అన్యాయమే జరుగుతుంది, కాబట్టి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలనిస్థానిక నాయకులు కూడా ప్రజా క్షేత్రంలో ఉండకుండా విలాసవంతమైన రాజకీయ జీవితానికి అలవాటు పడ్డారని మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు ప్రధాన రహదారి ఎన్నో రోజుల నుంచి ఇబ్బందికరంగా ఉందని కేవలం కమిషన్ల కోసమే రోడ్డు పనులు ప్రారంభమవ్వట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు హైడ్రా పేరుతో మూసి ప్రక్షాళన పేరుతో కేవలం పేద ప్రజల ఇండ్లను కూల్చి వారిని రోడ్డున పడేసి కేవలం పేద ప్రజలను మాత్రమే ఇబ్బంది పెడుతున్నారు బఫర్ జోన్ లో కట్టిన ఓవైసీ కాలేజ్ ని ఇప్పటివరకు ఎందుకు హైడ్రా ముట్టుకోలేని ప్రశ్నించారు ఇదే విషయమై ఎమ్మార్వో కు మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం అధ్యక్షులు చంద్రకాంత్ , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి , ఉప అధ్యక్షులు మహేందర్ రెడ్డి , మాజీ జిల్లా కార్యదర్శి జగన్ గారు, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, రవి, లక్ష్మణ్, మణికంఠ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సిములు, విజయ్, శివ బూత్ అధ్యక్షులు మాణిక్యం, దుర్గయ్య, నర్సింహా చారి, శ్రీకాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందుతో ఐక్యత భావం

### - రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న అధికారులు

### ‘రంజాన్ తోఫా’తో ముస్లిం కుటుంబాల్లో ఆనందం

### - ఇఫ్తార్ విందును ప్రారంభించిన తహసిల్దార్ వి సరిత

### “ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:మార్చి 18**

రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మండల కేంద్రంలోని మస్జీద్ - ఏ - బిలాల్ నందు నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందు మతసామరస్యానికి వేదికగా మారింది ఈ విందుకు తహసిల్దార్ వి సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ముఖ్యఅతిథులుగా హాజరై ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును స్వయంగా వడ్డించారు అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను గౌరవంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడంతో పాటు ‘రంజాన్ తోఫా’ కానుకలను అందిస్తోందని ‘రంజాన్ తోఫా’ ప్రతి ముస్లిం కుటుంబంలో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు,

ఈకార్యక్రమంలో,మస్జిదు కమిటీ ప్రతినిధులు, పెద్దలు, ముస్లిం సోదరులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...






# రంజాన్ పండుగ సందర్భంగా దావత్ -ఎ -ఇఫ్తార్ నిర్వహణ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గంలోని ముస్లింలకు దావత్ -ఎ -ఇఫ్తార్ కార్యక్రమాన్ని స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని, అన్ని మతాల పండుగలను నిర్వహిస్తుందని అన్నారు. ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని చెప్పారు. మైనారిటీ విద్యార్థులు చదువుకోవడానికి గురుకుల పాఠశాలలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ ,ఎంఆర్ఓ కృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పలువురు కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# టెలికాం నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ టెలీకామ్ నగర్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా. రంజాన్ పర్వదినం కార్యక్రమంలో భాగంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయండం జరిగింది.ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,సయ్యద్ నసీర్, సయ్యద్ రహ్మత్, సయ్యద్ షబ్బీర్,సయ్యద్ వజీర్, మొహమ్మద్ తాహెర్, మొహమ్మద్ బురాన్, షైక్ మునావర్ పాషా, ఖాదర్ ఖాన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# బిజెపి ఫ్లెక్సీలను చింపివేయడం అవివేకం

- బిజెపి పార్టీ నేత కంజర్ల కృష్ణమూర్తి చారి

**రామచంద్రపురం నీలగిరి వార్త**

భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజీ కాలనీలో, మ్యాక్స్ సొసైటీ దగ్గర ఎంఐజి ఫేస్ టు విద్యుత్ నగర్ దగ్గర, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి భారతీయ జనతా పార్టీ యొక్క ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది, తెలుగువారి కొత్త సంవత్సరం ఉగాది సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున ప్రజలకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు, ఈ ఫ్లెక్సీలను కొంతమంది ఆగంతకులు చించేశారు, ఇది తెలుసుకొని విద్యుత్ నగర్ కాలనీలో చింపివేసిన ఫ్లెక్సీ ను పనిశీలించిన కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా ఇతర పార్టీల ఫ్లెక్సీలను చించివేయడం అవివేకం అని పోలీస్ స్టేషన్లో వాళ్లపై కంప్లైంట్ చేశారు ,ఇటువంటి చర్యలు మళ్లీ చేస్తే చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బి జె పి బలపడుతోందని భయపడుతూ ఇటువంటి చర్యలు చేస్తున్నారని,ఎన్ని ఫ్లెక్సీలు చింపిన ప్రజల్లో బిజెపి పై మరియు నరేంద్ర మోడీ నాయకత్వంపై ఉన్న ప్రేమ,అభిమానాలను, గౌరవాన్ని , ఉన్నతమైన స్థానాన్ని ఎవరూ చెరిపేయలేరు అని అన్నారు, ఈ కార్యక్రమంలో శంషాబాద్ రాజు ,ప్రవీణ్ కుమార్ ,కల్లురాం, దుర్గయ్య, శ్రీనివాస్, కృష్ణ, గోపాల్, రోహిత్ గౌడ్, జగన్మోహన్, కృష్ణ,దేవా తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.




# రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా కక్కునూరు వెంకటేష్ గుప్తాకు ఘన సన్మానం

**షాద్‌నగర్ (ఫరూక్ నగర్): నీలగిరి వార్త ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కక్కునూరు వెంకటేష్ గుప్తాను ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని వెంకటేష్ గుప్తాను శాలువా, పూలమాలలతో ఘనంగా గౌరవించారు. సేవా గుణానికి దక్కిన గుర్తింపు: ఎల్కుర్తి నారాయణ గుప్తాఈ సందర్భంగా ఎల్కుర్తి నారాయణ గుప్తా మాట్లాడుతూ, కక్కునూరు వెంకటేష్ గుప్తాకు జిల్లా స్థాయి పదవి దక్కడం ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమని కొనియాడారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సామాజిక సేవా కార్యక్రమాలే ఆయనను ఈ స్థాయికి చేర్చాయని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. అంకితభావం కలిగిన నాయకుడు: నీల రవీందర్సామాజిక కార్యకర్త నీల రవీందర్ మాట్లాడుతూ, కార్యకర్తల పక్షాన నిలబడే నాయకుడు వెంకటేష్ గుప్తా అని ప్రశంసించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఆయన నియామకం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని, సామాజిక సమస్యల పరిష్కారంలో ఆయన



ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్యులుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టంగుటూరి విజయకుమార్, బండారు శంకర్, గజవాడ యశ్వంత్, మలిపెద్ది శ్రీనివాస్ (పొట్టు) తో పాటు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ కమ్యూనిటీకి చెందిన వ్యక్తికి జిల్లా స్థాయిలో ప్రాధాన్యత దక్కడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- తీవ్రమైన దుర్గంధంలో ప్రజల అవస్థలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు.మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు,స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని వాపోతున్నారు.ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# డివిజన్ లో మౌలిక వసతులు కల్పించడమే నా లక్ష్యం

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధి సందయ్య నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు ను ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానికవాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డివిజన్ లోని ప్రతి కాలనీలలో, బస్తీల్లో గుంతలమయం లేకుండా సౌకర్యవంతమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి స్థానికవాసులకు వెసులుబాటుగా ఉండేందుకు కోట్లాడి రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లను వేయిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విధ్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సహకారంతో అధిగమించామని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్లైతే తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతానని హామీ ఇచ్చారు.కార్పొరేటర్ సొంత ఖర్చులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుడి, బడి నిర్మించి స్థానిక నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ.. అందులో భాగంగా సైయింట్ ఫౌండేషన్ ద్వారా సెమీ స్కిల్ సెంటర్ లో రెండు వేల పై చిలుకు మహిళలకు వివిధ కోర్స్ లలో శిక్షణ కల్పించి వారికీ ఉపాధి కల్పించానని



పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఆరంభ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు బసవయ్య, కోదండరావు, సురభి కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, సబినా కుమారి, నీలకంఠ రెడ్డి, సౌజన్య, కల్యాణి, జయ, రాములమ్మ, కుటుంబరావు, నరసింహ రెడ్డి, నెంరామ్ చౌదరి, బలరాం వర్మ, సాంబశివరావు, శిరీష, డాక్టర్ మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అఫ్రీన్, లక్ష్మి జయలక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోపి నగర్ బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడాలని డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం

- బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భూ కబ్జాలు కాకుండా కాపాడాలని బీసీ హాస్టల్ స్థలాన్ని,ప్రభుత్వ భూమిని కాపాడి ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించిన బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎమ్మార్వో కి ప్రభుత్వ స్థలాలు ముఖ్యంగా బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎంఆర్ఓ డిప్యూటీ కలెక్టర్ కి విన్నవిస్తూ ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడి ప్రహరీ గోడలు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి పత్రం సమర్పించడం జరిగింది. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణం ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయటానికి ప్రయత్నం జరిగిందని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . కళ్యాణమండపం పేదలకు నిర్మించడానికి కార్పొరేటర్, ఎమ్మెల్యే లు కూడా హామీ ఇవ్వడం జరిగింది. కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ పేదలకు అనుకూలంగా ఉంటుందని విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది ముఖ్యంగా అంబేద్కర్ భవనం బీసీ హాస్టల్ మధ్యన పక్కన ఖాళీ స్థలం ఉంది కమిటీ హాల్ కళ్యాణమండపం గురించి శాంక్షన్ అయినట్టు కూడా ఎమ్మెల్యే ద్వారా తెలిసింది దయచేసి ప్రహరీ గోడ నిర్మాణం చేసి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని మెమరండంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. పక్కనే స్కూల్ కూడా ఉంది ఆ స్కూల్లో పదవ తరగతి వరకు



విస్తరిస్తే స్థలం కూడా అవసరం అవుతుంది. ప్రభుత్వ స్థలాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా కాకుండా కాపాడాలని పదేపదే తమరితో విన్నవించుకుంటున్నామని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బట్టు రాజు, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి, రవీంద్ర చారి, సుభాష్ ,రవి చారి సతీష్ చారి పాల్గొనడం జరిగింది .

# బిజెపి తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటూ డైవర్ట్ రాజకీయాలు చేస్తుంది

- యువ కాంగ్రెస్ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**



గత ప్రభుత్వ హయంలో వారు చేసిన అప్పులు తీర్చుకుంటూ సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువ కాంగ్రెస్ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని మహాలక్ష్మి పథకం కింద కోట్లాది మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు. 500 రూపాయల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు పై సన్న బియ్యం వంటి పథకాలతో పాటు రైతులకు రుణమాఫీ. లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి మూడుసార్లు విజయం సాధించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని తొమ్మిది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత వల్ల ఈరోజు గ్యాస్ కొరత ఏర్పడిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని ఉద్దేశంతో డైవర్టు రాజకీయాలు చేస్తూ ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటూ షో చేస్తున్నారన్నారు.

# పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక అందిస్తాం

- మైనర్ బాలిక మృతి పై ముబారక్ పూర్ లో నిజ నిర్ధారణ కమిటీ పర్యటన - సంఘటనకు సంబందించిన వివరాలు రైతు,గ్రామస్తుల ద్వారా సేకరిస్తున్నాం

- ఇంచార్జి జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీకాంత్,జిల్లా కార్మిక శాఖ అధికారి యాదయ్య

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట్ మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామంలో గత జనవరి 28న జరిగిన మైనర్ బాలిక మృతిపై జిల్లా సీడబ్ల్యూసీ అధికారులు నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా సీడబ్ల్యూసీ ఆదేశాల మేరకు బుధవారం ముబారక్ పూర్ గ్రామానికి నిజ నిదరణ కమిటీని సభ్యులు చేరుకొని బాలిక మృతి సంబందించిన వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీకాంత్,జిల్లా కార్మిక శాఖ అధికారి యాదయ్య మాట్లాడుతూ జనవరి 28న జరిగిన బాలిక (మైనర్)మృతి పై ముబారక్ పూర్ గ్రామానికి రావడం జరిగిందని చెప్పారు.రైతు దయాకర్ రెడ్డిని కూడా విచారణ చేయడం జరిగిందని ట్రాక్టర్ మాదే కానీ మా పొలంలో మాత్రం బాలిక పని చేయడం లేదని ఆయన తెలిపారని అన్నారు.ఇంకా గ్రామస్తులను కూడా పూర్తిస్థాయిలో ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుంటామని చెప్పారు.బాధిత కుటుంబ సభ్యుల గ్రామానికి చేరుకొని వారిని కూడా విచారణ చేస్తామని,మైనర్ బాలిక మృతికి సంబంధించిన అన్ని రకాల వివరాలు సేకరించి నివేదికను జిల్లా సీడబ్ల్యూసీ అధికారులకు అందజేస్తామని తెలిపారు.అధికారులు,నిజనిర్ధారణ కమిటీ



సభ్యులు నామమాత్రంగా విచారణ చేయకుండా బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా విచారణ చేసి నివేదికను సంబంధిత అధికారులకు సమర్పించాలని గ్రామస్తులు కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ నిజ నిర్దరణ కమిటీలో శివరాజ్,కవిత,రాజ్ నాయక్, అర్పిల,శ్రీనివాస్ సర్పంచ్ జయయ్య,వార్డు సభ్యులు, తదితరులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం హర్షణీయం

- అయ్యప్ప స్వామి ఆలయం చైర్మన్ బెలిదె శ్రీనివాసులు ఆద్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ట్రస్ట్ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా పేద వారికి తనవంతు సహాయం చేస్తున్నారని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ అన్నారు. బుధవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా పేద మహిళలకు ఆలయ కమిటీ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ మాట్లాడుతూ అమావాస్య పర్వదినం సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. అంతే కాకుండా జాతీయ రహదారి పక్కన వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటుచేసి బాటసారులకు దాహార్తిని తీరుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో పేదవారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. జాతీయ రహదారి పక్కన అయ్యప్ప స్వామి గుడి ముందు వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు . ఆర్యవైశ్యులలో పేదింటివి మహిళలకు ఆడపిల్ల పుడితే వారికి 1000 ఆర్థిక సాయం ఇస్తున్నట్లు చెప్పారు. దారం రమ్యకు ఆడపిల్ల జన్మించిన సందర్భంగా 1000/- రూపాయలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బిక్కుమళ్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, నరేందర్ నాయుడు, గుండా శ్రీధర్, ఉప్పల సత్యనారాయణ, స్వర్ణ సింగ్, శ్రీరంగం రాము, భోనగిరి కృష్ణ , గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ , తదితరులు పాల్గొన్నారు.





# టిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు

- దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు సన్మానించిన పాఠశాల

**దేవరకొండ నీలగిరి వార్త**

సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని సృజనాత్మకతతో విద్యార్థుల్లో ఉన్న శక్తిని వెలికి తీయడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర అద్వితీయమని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ హాజరు కాగా వారితోపాటు ఉపాధ్యాయనీలను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చెరుపల్లి రాజేష్ మాట్లాడుతూ ప్రతి మహిళా దినోత్సవం మహిళలకు ఓ ప్రత్యేకమైనటువంటి రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు చెరిపెల్లి జయలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఛాలెంజ్ లు విసరడం ఆయా పార్టీల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం

- విలేకరుల సమావేశంలో
- సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పాలక, ప్రతిపక్షాలు మీరంటే మీరు డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని చాలెంజ్ లు విసరటం రాజకీయ దిగజారుడుకు నిదర్శమని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాలలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష టిఆర్ఎస్, మాట్లాడుతున్న మాటలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనంగా ఉన్నాయన్నారు.ప్రధాన రాజకీయ పార్టీలు, బూర్జవా నాయకులు డ్రగ్స్ వాడుతున్నా యంటే రాజకీయాలు ఎలా దిగజారు తున్నాయో అర్థమవుతుందన్నారు. అలాంటి వాళ్లను ఆయా పార్టీలు ప్రక్షాళన చేసేందుకు ఏమి చర్యలు తీసుకుంటాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. డ్రగ్స్ కేసులో దొరికిన వారికి నోటీసులు ఇవ్వడమే కాదని ఆయా పార్టీలు వారిని సస్పెండ్ చేయాలన్నారు. ఈ కేసులో సంబంధం ఉన్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇరాన్ పై యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ వెంటనే చొరవ తీసుకోవాలన్నారు. దేశంలో గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని దాని పర్యవసనాలు భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందన్నారు. అమెరికాకు బిజెపి దాసోహం అయ్యిందన్నారు. తక్షణమే బిజెపి యుద్ధాన్ని ఖండించాలని కోరారు. పార్లమెంట్ లో మహిళా బిల్లు వెంటనే ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలన్నారు.




జనాభా లెక్కలు, డీలిమిటేషన్ తర్వాత పార్లమెంట్ లో పెడతామని చెప్పడం లో అర్థం లేదన్నారు. రోహిత్ వేముల చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, కందాల శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఫోటో పరివార్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత జోత్స్నా కు సన్మానం

- అభినందించి శాలువతో సన్మానించి జ్ఞాపికను అందించిన పట్టణ పద్మశాలి మహిళా సంఘం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఫోటోగ్రఫీ రంగంలో మారుతున్న కాలాన్ని కనుగుణంగా కొత్త కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకొని సాంకేతికత పరిజ్ఞానంతో విజయ పరంపర కొనసాగిస్తున్న(ఫోటో మహారాణి రాణి ) దేవరకొండ పట్టణానికి చెంది పట్టణ పద్మశాలి మహిళా సంఘం కోశాధికారి సంగిశెట్టి జోత్స్న మరిన్ని అవార్డులు సాధించాలని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం దేవరకొండ పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఫోటోఫరివార్ ఆఫ్ ఇండియా అవార్డును అందుకున్న మహిళా సంఘం కోశాధికారి సంగిశెట్టి జోత్స్న ను పట్టణ పద్మశాలి సంఘం పట్టణ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, పట్టణ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు చేరుపెల్లి జయలక్ష్మి, పట్టణ పద్మశాలి సంఘం ఉప్పల శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన జోత్స్నా ఫోటోగ్రఫీ రంగంలో తనకున్న పరిజ్ఞానాన్ని పదును పెట్టి జాతీయస్థాయిలో అవార్డును పొందడం పద్మశాలి మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు పగిడిమర్రి ,గాజుల వినయ్, యువజన సంఘం నాయకులు పగిడిమర్రి సతీష్, మాకం సాయి ,శివ, మహిళా సంఘం నాయకురాలు అలివేలు, చంద్రకళ ,పావని, వడ్డేపల్లి గీత , మునిని నాగలక్ష్మి, పాల్గొని అభినందనలు తెలియజేశారు.




# ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ గ్రూప్ వీడ్కోలు

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ విద్యను పూర్తి చేసి ఉన్నత చదువులు కొనసాగిస్తూనే ఉద్యోగ అవకాశాల కోసం శ్రమించాలని అప్పుడే విద్యార్థుల యొక్క కలలు సహకారం అవుతాయని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ ఎం కె ఆర్ అటానమస్ కళాశాల పూర్వ విద్యార్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు.మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో బుధవారం ఆర్ట్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పున్న శైలజ పున్న వెంకటేశ్వర్లు దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి మాట్లాడుతూ ఇక్కడి నుండి వెళ్ళిన విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని పేర్కొన్నారు. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన పున్న శైలజ దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ మా కళాశాల పూర్వ విద్యార్థి కావడం మాకు ఎంతో గర్వకారణం అని చైర్ పర్సన్ పదవి స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మా కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు వారి భవిష్యత్తుకు సంబంధించి మంచి ఉపన్యాసాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, సీవోఈ జి. లింగారెడ్డి డాక్టర్ కె. పృథు, డాక్టర్ కె.రేణుక, డాక్టర్ వి.మకట్లాల్, డాక్టర్ ఎం ప్రభాకర్, పి.మధు, ఎస్. వెంకటరెడ్డి తదితర అధ్యాపకులు అధ్యాపకేతరులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు,వృద్ధులకి ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండ్ ఫ్లోర్ లో కేటాయించాలి

- టి ఎన్ టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లని ఉగాది, శ్రీరామనవమి లేదా వచ్చే నెల మొదటి వారంలో సీఎం సమక్షంలో ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికి ఇచ్చే క్రమంలో దివ్యాంగులకు,వృద్ధులకి కింద వరుసలో ఇవ్వాలని టి ఎన్ టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అధికారులను,ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో శీతల రోషపతి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సుముహూర్తం రానే వచ్చిందని,రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సుదీర్ఘ పోరాటం చేసి ఎండోమెంట్ భూమి సేకరణ చేసి దేవుడు గుట్ట వద్ద 2,160 ఇండ్లను కట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు శీతల రోషపతి.హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో కాల్వకట్ట,రోడ్ల పక్కన తొలగించిన వారికి ప్రథమ ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,రాము, స్వరూప,మణి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి వ్యాపార దిగ్గజం ఎల్ఐసి ఏవోఐ జనరల్ సెక్రెటరీ వెంకట్ నారాయణ

**దేవరకొండ నీలగిరి వార్త**

వ్యాపార రంగంలో అంకితభావం కృషి పట్టుదల మర్యాద మంచితనం కలబోసుకుని గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు ఎల్ఐసి ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తూ 100 పాలసీలు పూర్తిచేసిన దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ఎల్ఐసి ఏవోఐ జనరల్ సెక్రటరీ నోముల వెంకటనారాయణ ఎల్ఐసి ఏజెంట్లకు ఆదర్శప్రాయుడని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన వంద పాలసీలు పూర్తి చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని దేవరకొండ ఎల్ఐసి ఏవోఐ బ్రాంచ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎల్ఐసి కార్యాలయంలో ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ప్రోత్సాహాన్ని అందించి ముందుకు నడిపించిన ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ రఘురాం నాయకులు సైతం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మరింత అభివృద్ధి సాధించి మరెన్నో పాలసీలు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ దేవరకొండ బ్రాంచ్ ప్రెసిడెంట్ కొలుకుల పల్లి రామన్, డివిజన్ నాయకుడు మలిరెడ్డి పర్వత్ రెడ్డి, ఐసీయూ స్టాప్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పత్రికా ప్రకటన

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో గల సర్వేనెంబర్లు 107,108 బ్లాక్ నెంబర్ 15 విస్తీర్ణము 1070 చతురపు గజములు గల ఖాళీ స్థలము బాచిమంచి గిరిబాబు తండ్రి సీతారామశాస్త్రి నివాసము హుజూర్ నగర్ పేరున గల విక్రయ దస్తావేజు నెంబర్ 37 37/2008 నివాస గృహము నుండి మారే సమయములో (డాక్యుమెంట్) పోయినది.ఇట్టి విక్రయ దస్తావేజు నెంబర్ 37 37/2008 దాఖలాగలది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు,సెల్ నెంబర్ కు తెలియపరచినతో మేము తీసుకొనగలను.

**ఇట్లు బాచిమంచి చంద్రశేఖర్ హుజూర్ నగర్**

**సెల్ నెంబర్ 9014934797**



# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త


దేవరకొండ పురపాలక లోని 20 వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం శానిటరీ ఇన్స్పెక్టర్ సురికి శంకర్ గౌడ్ గుత్తే జవాన్లతో కలిసి తడి చెత్త పొడి చెత్త పై పట్టణ ప్రజలకు అవగాహన చేసి తడి చెత్త పొడి చెత్త సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం వచ్చే ట్రాక్టర్లకు విడివిడిగా చెత్తలను అందించాలని తెలిపారు. ఎక్కడ పారిశుద్ధ్య సమస్యలు ఉన్న తమ సిబ్బందికి సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తే జవాన్లు శరత్ ,రాజేష్, తదితరులు ఉన్నారు.



# దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

షడ్రుచుల సమ్మేళనం ఉగాది చేదు తీపి వగరు పులుపు కలగలిపిన కొత్త ఆలోచనలకు కొత్త ఆవిర్భాలకు నిలయంగా నూతనంగా ప్రారంభించుకునేటువంటి నూతన సంవత్సరమే ఉగాది అని దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ సి.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. శ్రీ పరాభ నామ సంవత్సర పురస్కరించుకొని పాఠశాలల్లో బుధవారం ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు అందించి ఉగాది యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. భారతీయ సంస్కృతి పండగలు సాంప్రదాయాలు వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ కార్మికుల సమస్యలపై ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన బిఎంఎస్ సంఘ్

నీలగిరి వార్త /మర్చి 18/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై భారతీయ మజ్దూర్ సంఘ్ వేములపల్లి ఎంపీడీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది పారిశుద్ధ్య కార్మికులకు జీతం పెరుగుదల గురించి వారికి ఈఎస్ఐ,పిఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ కట్ చేస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ బి ఎం ఎస్ నుండి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బి ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ మజ్జిగపు జంకా రెడ్డి, దుండిగాల నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది జంకా రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల పక్షాన నిలబడి వారి న్యాయమైన కోరికలను నెరవేర్చే వరకు భారతీయ మజ్దూర్ సంఘ్ నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందని తెలిపినారు.



# భగత్ సింగ్ వంటి విప్లవ వీరుల ఆశయాలు యువతకు ప్రేరణ కావాలి

## - సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

దేశం కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని గంజాయి, డ్రగ్స్ , మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) సూర్యాపేట పట్టణ కమిటీ మూడవ మహాసభ బుధవారం సూర్యాపేట పట్టణంలోని ధర్మభిక్షం భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువజన సమాఖ్య పార్టీకి చాలా కీలకమైనదని అన్నారు. విద్యార్థి సంఘంలో చురుగ్గా పాల్గొన్న నాయకులు విద్యార్థి దశ దాటిన తర్వాత యువజన సమాఖ్యలో చేరి యువతకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. నేటి యువత డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయికి బానిసలు అవుతున్నారని, యువతను సన్మార్గంలో నడిపే దిశగా విద్యార్థి సమాఖ్య పనిచేయాలని అన్నారు.

సిపిఐ పార్టీ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, అంతర్జాతీయ పరిణామాలు, రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు, మహిళల భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో విద్య ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ సమస్య లపై యువజన సమాఖ్య సభ్యులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చామల అశోక్ కుమార్ మాట్లాడుతూ యువజన సమాఖ్య సభ్యులు సిపిఐ పార్టి సిద్ధాంతం పట్ల



అవగాహనపెంచుకోవాలని, పేదల సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. పార్టి పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత యువజన సమాఖ్య పట్టణ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సమాఖ్య గౌరవ అధ్యక్షులు గా కుక్కడం శౌరి, పట్టణ అధ్యక్షులుగా బూర సైదులు, ప్రధాన కార్యదర్శి గా ఎడెల్లి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా నిమ్మల శేఖర్, అయితగాని కామేష్, ఆలగడప గోపి, కౌన్సిల్ సభ్యులు గా నిమ్మకంటి నాగరాజు, నిమ్మకంటి సతీష్, చిట్యాల గోపి, కప్పల రాము ఎన్నికైనారు. మహిళా కమిటీ సభ్యురాలు హేమలత కూడా పాల్గొన్నారు.

# ఇరాన్ పై యుద్ధాన్ని ఆపాలి చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలి

- అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కాయి...
- యుద్ధాన్ని మోడీ వ్యతిరేకించాలి.
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు
- సూర్యాపేటలోతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం నాల్గవ వర్ధంతి
- సందర్భంగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు బి దాని పర్యవసానాలు అనే అంశంపై సెమినార్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

అమెరికా, ఇజ్రాయిల్ ఇరాన్ పై యుద్ధం ఆపాలని, చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు సూచించారు. గురువారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోని విజయ్ కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం నాలుగవ వర్ధంతి సందర్భంగా సిపిఎం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు బి దాని పర్యవసానాలు అనే అంశంపై జరిగిన సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇరాన్ పై యుద్ధం మూలంగా దేశంలో గ్యాస్ కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు. ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయి రాబోయే రోజుల్లో చమురు, డీజిల్, పెట్రోల్ దొరకకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పై 60 రూపాయలు పెంచిందన్నారు. మోదీ ప్రభుత్వం దేశ ప్రయోజనాల కన్నా ఇరాన్ పై యుద్ధానికె ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు.ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాదం, ఇజ్రాయిల్ దాడి చేసి వందలాది మంది సాధారణ పౌరులను హత మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇరాన్ పై వెంటనే దాడులను ఆపేయాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, ఇరాన్ దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించి దాడి చేయడం హేయమైన చర్యని, అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గాన్ని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఖనిజాలు, సహజ వనరులపై, ఆయిల్ నిల్వలపై కన్నేసిన అమెరికా, ఇరాన్ ను ఎలాగైనా తన దారిలోకి తెచ్చుకొని అక్కడున్న ఆయిల్ నిల్వలను కొల్లగొట్టాలనే దురుద్దేశంతోటే ఇజ్రాయిల్ తో కలిసి దాడులకు పాల్పడిందని అన్నారు. ఇజ్రాయిల్, అమెరికా కలిసి పాలస్తీనాను స్మశానంగా మార్చాయని, ఇప్పుడు ఇరాన్ పై గురిపెట్టేయాని విమర్శించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం యుద్ధాలు చేసి సాధారణ ప్రజలను హతమార్చడం అన్యాయం అన్నారు. ఎంతో కాలంగా భారతదేశానికి మిత్ర దేశంగా కొనసాగుతున్న ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి చేసిన భారత ప్రభుత్వం నోరు మెదపకుండా ఉండడం అన్యాయమని అన్నారు. అమెరికాకు భయపడి నరేంద్ర మోడీ నోరు మూసుకొని ఉంటున్నాడని, యుద్ధం వల్ల పశ్చిమాసియాలో పని చేస్తున్న కోటి మంది భారతీయులకు ఉపాధి పోయే అవకాశం ఉందని, దిగుమతులపై పెద్ద ఎత్తున ధరలు పెరిగి భారత ప్రజలపై భారం పడే అవకాశం ఉందని, అందుకే యుద్ధాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం మాట్లాడాల్సిన అవసరం ఉందని అన్నారు. .భారత ప్రభుత్వం వెంటనే స్పందించి









అమెరికా, ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని ఖండించాలి. ప్రజాస్వామ్య దేశాలతో కలిసి యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నం చేయాలని కోరారు. వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని ఈ తరానికి ఆమెఒక స్ఫూర్తి అని ఆమె పోరాటం అందరికీ ఆదర్శం అని అన్నారు. తుపాకీ పట్టి నిజాం గడగడ లాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు. ఆడవాళ్లు అబలలు కాదు సభలు అని నిరూపించిన యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పూస్తున్నారని అన్నారు. ఇది ఆనాటి అమరవీరుల త్యాగానికి ద్రోహం చేసినట్టునని బిజెపి పై మండిపడ్డారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వ మైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని అన్నారు. మహిళ ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్సూచిగా దిగిచారని అన్నారు. తన జీవితాంతం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. మహిళలకు సంపూర్ణ స్వరాజ్యంరావాలని ఆమె నిరంతరం తపించేవారని ఆ దిశగా అనేక ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. చట్ట సభలకు వన్నెతెచ్చిన మహానేత మల్లు స్వరాజ్యం అన్నారు. ప్రస్తావిస్తే అధికార పార్టీ నాయకులు హడలిపోయే వారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. మహిళ అయినప్పటికీ పురుషులతో ఏమాత్రం తీసుకొని విధంగా పని చేశారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి మహిళ మల్లు స్వరాజ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు మహా శక్తి ఆమె ఒక ఉద్యమ కిరణం అని అన్నారు. అంతకుముందు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు అలపించిన గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

- ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి....
- కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు...
- మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ జబ్బార్.......

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 18

మునగాల:ఆర్డీవో సూర్యనారాయణ.... ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ జబ్బార్, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఒక్కపొద్దు లో ఉన్న ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ముస్లింల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.మైనార్టీ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంఈఓ సలీం షరీఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, వరప్రసాద్ రెడ్డి, కేవిఎన్ ప్రసాద్, పందిరి నాగిరెడ్డి,చింతలపాటి శ్రీనివాస్, బాజాన్, బాగ్దాద్, రహీం, అహ్మద్ అలీ,మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పీడిత ప్రజల కొసం పోరాటా లు చేసిన వీరవనిత స్వరాజ్యం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి.

నీలగిరివార్త /మర్చి 18/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పీడిత ప్రజల కొరకు అహర్నిశలు పోరాటాలు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మల్లు స్వరా జ్యం నాలుగో వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో సభ జరిగింది. మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భు క్తి కోసం మానవాళి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె నిజాముకు రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాటాలు చేసి పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత వారికి దక్కిందన్నారు. వారు సల్పిన పోరాటం ఫలితంగానే 10 లక్షల ఎకరాలు పేదలకు పంచడం జరిగిందని వెట్టిచాకిరిని రద్దు చేయించారని అలాంటి పోరాటాలు మరువలేని నేటి యువతకు ఆదర్శమని ఆయన అన్నారు. ఎత్తిన జెండాను దించకుండా ఆ జెండా దేశవ్యాప్తంగా రెపరెపలాడాలని ఆశించిన రోజు రావ ని అన్నారు. ప్రపంచ సంపదను కొందరికే దోచుకోవడం కోసం ఈనాటి పాలకులు పెట్టుబడిదారులకు గులా గిరి చేస్తున్నారని అలాంటి పాలకులను పారదోలి పేదలకు న్యాయం చేయాలన్నది ఆమె ఆశయమని వివరించారు. అందుకు ఆమె ఎంచుకున్న



మార్గం మార్క్సిజమేనని ఆ సిద్ధాంతం వల్లనే మానవాళికి విముక్తి అని తెలిపారు. మతాల పేరుతో ఈనాటి మతోన్మాదులు చేస్తున్న కుట్రలను వారి రెచ్చగొట్టే ప్రసంగాలను యువత వినకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని ఆమె ఆశించారన్నారు. తుది శ్వాస వరకు ఆమె పోరాటాలు చేసిందని ఆ పోరాటాలు సఫలీకృతం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి, పట్టణ కార్యదర్శులు గౌతమ్ రెడ్డి భావండ్ల పాండు జగదీష్ చంద్ర పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో వరంగల్ కు ప్రాధాన్యత ఇవ్వాలి

- గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో వరంగల్.
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ వరంగల్ జిల్లా సమితి సమావేశం గన్నారపు రమేష్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయం శివనగర్ తమ్మెర భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత రాష్ట్ర రెండవ రాజధానిగా పేరుగాంచిన వరంగల్ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వరంగల్ అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిపోయిందని అన్నారు. ఈ నెల 20న అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్ కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. విద్యా సంస్థలకు నెలవైన వరంగల్ లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ ను ఐటీ హబ్ గా అభివృద్ధి చేయాలని, కాకతీయ విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉన్న వరంగల్ లో ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, సీఎం, మంత్రులు ప్రత్యేక చొరవ చూపి వరంగల్ కు ఐటీ కంపెనీలను తీసుకురావాలని కోరారు. వరంగల్ మెగా టెక్స్ టైల్ పరిశ్రమ పనులన్నీ పూర్తి చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఉత్తర తెలంగాణా కు వైద్యం పరంగా పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంను మరింత అభివృద్ధి చేయాలని,




వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సకాలంలో పూర్తి జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వరంగల్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం నిధులు కేటాయించిన ప్రభుత్వం పనులను ప్రారంభించాలని, ప్రధానంగా నగరంలో 2041 మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా రోడ్ల విస్తరణ, స్మార్ట్ వాటర్ డ్రైన్ లు, పార్కులు, పట్టణ సుందరీకరణ, పర్యాటక రంగం అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పన వంటి పనులు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్ లో కనీసం వెయ్యి కోట్లు కేటాయించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, అక్కపెల్లి రమేష్,బుస్సా రవీందర్, సంగి ఎలేందర్,చెన్నకేశవులు, జిల్లా సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వరుడు యాకాంబ్ర చారి, రహేలా, జన్ను రవి, చింతకింది కుమారస్వామి అనంత రెడ్డి జాన్ పాల్, పరికిరాల రమేష్ మస్క సుదీర్ పార్థసారధి సువర్ణ రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# భరోసా దరఖాస్తులు ప్రారంభం

- కొత్త పట్టాదారులకు ఈ నెల 25ఆఖరు ఏఓ

నాంపల్లి నీలగిరి వార్త మార్చి 18,



మండల పరిధిలోని రైతులకు 2025- 26 యాసంగి సీజన్కు సంబంధించి రైతు భరోసా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి బి. శివ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతు భరోసా దరఖాస్తు ఫారంతో పాటు,పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం క్లస్టర్ ఏఈఓలకు లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు మార్చి 25లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బ్యాండ్ మేళం సినిమా యూనిట్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం వరంగల్ అమ్మవారిని బ్యాండ్ మేళం సినిమా ప్రమోషన్స్ లో భాగంలో వరంగల్ విచ్చేసిన సందర్భంగా చిత్ర యూనిట్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినిమా హీరో రోషన్ హీరోయిన్ శ్రీదేవి డైరెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆజం జాహి మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి

- వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలను కలిసిన జిల్లా నాయకులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆజం జాహి మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 17వ తేదీన జిల్లా నాయకులు హైదరాబాదులోని రాష్ట్ర వామపక్ష పార్టీల నాయకులను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు జిల్లా వామపక్ష పార్టీ నాయకులు ఈరోజు ఎం సి పి ఐ యు పార్టీ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం అనంతరం తెలిపారు. అలాగే భవిష్యత్తు కార్యక్రమాన్ని కూడా చర్చించుకోవడం జరిగిందని వారు తెలిపారు.హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఎం రాష్ట్ర నాయకురాలు జ్యోతి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు బి ప్రదీప్ ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సిపిఐ ఎంఎల్ నాయకులు గుర్రం విజయ్ కుమార్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు కే రమ , లను కలవడం జరిగింది.సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రిటైర్డ్ అయిన 318 మంది ఆజం జహీ మిల్లు కార్మికులకు మిల్లు స్థలంలో ఇవ్వాల్సిన పట్టాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని వారిచ్చిన వినతి పత్రంలో తెలిపారు అలాగే మిల్లు కార్మికుల కార్యాలయము నగరానికి చెందిన ఒక వ్యాపారి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని కూల్చి వేశారని దీనిపై నగరంలోని వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులు మేధావులు ఆందోళన చేసి అడ్డుకున్నారని తిరిగి అదే స్థలంలో మిల్లు కార్మికులకు




కార్యాలయం కట్టించాలని వారిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.
రాష్ట్ర నాయకులను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే భాష మియా సిపిఎం జిల్లా నాయకులు సింగారపు బాబు ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ సిపిఐ ఎంఎల్ నాయకులు భైరబోయిన ఐలయ్య, మిల్లు కార్మికులు కూడా ఉన్నారన్నారు.ఈ సమావేశంలో ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ సిపిఐ జిల్లా నాయకులు గన్నారపు రమేష్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు నాయకులు రఘుసాల సుమన్ సిపిఐ ఎంఎల్ నాయకులు నాయకులు భైరబోయిన ఐలయ్య సిపిఎం నుండి ఇనుముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



చెన్నైలోని జాయ్ వ్యవసాయ అగ్రిటెక్ విశ్వవిద్యాలయంలో మార్చి 26, 27 తేదీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ అగ్రిటెక్ వ్యవసాయ సదస్సుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు ఆహ్వానం పొందారు.పత్రికా విలేఖరిత( జర్నలిజం) విభాగానికి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ ఎల్. జితేందర్ సంయుక్తంగా సిద్ధం చేసిన "వ్యవసాయ ఆర్థిక శాస్త్రం సుస్థిర అభివృద్ధి" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సదస్సులో ప్రవేశపెట్టేందుకు ఆమోదం లభించినట్లు కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అంతర్జాతీయ సదస్సులో వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆధునిక అగ్రిటెక్ విధానాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి అంశాలపై ప్రపంచంలోని పలు విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, అధ్యాపకులు పాల్గొని తమ పరిశోధనలను సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు పాల్గొనడం విశ్వవిద్యాలయానికి గౌరవకారణమని ప్రధానాచార్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, డాక్టర్ ఎల్. జితేందర్‌లను కళాశాల అధ్యాపక వర్గం, విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ






- రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.
- పేద ముస్లిం లకు రంజాన్ కానుకల అందజేత.
- నియోజక వర్గానికి ఎక్కువ మొత్తం లో దుస్తుల కిట్ ల కేటాయింపు పట్ల హర్షం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు.

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో బుధవారం క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ఈద్ కా తోఫా" కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పేద ముస్లిం లకు దుస్తులను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం పరస్పర ప్రేమ, దయ, త్యాగానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పండుగల సందర్భంగా అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ముఖ్యమంత్రి మైనారిటీల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కొనియాడిన మంత్రి మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు 3500 "ఈద్ కా తోఫా"లను అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈద్ పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈద్ కా తోఫా ల అందజేత వల్ల నిరుపేద ముస్లిం లు పండగను సంతోషం గా ఆనందం గా జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, రంజాన్ మనుషుల్లో మనస్ఫూర్తి, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారం అవసరమని, ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. పండుగలు మనలను ఒకటిగా కలిపే వేదికలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ఖాన్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, చింతాకుల అనిల్ కుమార్ బస్వరాజు కుమార స్వామి ఆర్ డి వో సుమ, డిఎండబ్ల్యూ ఓ రమేష్, బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కన్స్యూమర్ రక్షణ హక్కులపై అవగాహన కలివిస్తున్న

- కొడిమాల శ్రీనివాసరావుకు సన్మానం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కృష్ణయ్య అధ్యక్షతన వినియోగదారుల హక్కుల పై చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్స్ సంధ్యారాణి (రెవెన్యూ) అలాగే అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గణేష్ విచ్చేసి అధికారులను వివిధ సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల చైతన్యంతోనే విక్రయ దార్ల మోసాలను అరికట్టవచ్చని దీనికి ప్రతి ఒక్కరూ సంబంధిత ఓఅధికారులు వినియోగాల సంఘాలకు సహకరించాలని ముఖ్యంగా కళాశాలలో స్కూళ్లలో కళాశాల కన్స్యూమర్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులను చైతన్యపరిచి తద్వారా ప్రజలను చైతన్య పరచాలని అన్నారు .ఈ సందర్భంగా కోడి మాల శ్రీనివాసరావు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరిస్తూ ఎంతోమందిని తన ప్రసంగాల ద్వారా వివిధ కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నందుకు అభినందిస్తూ సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, అలాగే జిల్లా తూనికలు కొలతలు .అధికారి, జిల్లా హార్టికల్చర్, ఆఫీసర్ డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితరులు శ్రీనివాసరావును అభినందించారు.




# ప్లానిటోరియం లో పరికరాల ఏర్పాటు పై విదేశీ ప్రతినిధులతో సమీక్ష

- నగర మేయర్ గుండు సుధారాణ.
- క్షేత్ర స్థాయిలో విదేశీ ప్రతినిధులతో కలిసి ప్లానిటోరియం పనుల పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్లానిటోరియం లో పరికరాల ఏర్పాటు పై విదేశీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల ప్లానిటోరియం నిర్మాణ పనులను బుధవారం మేయర్ క్షేత్ర స్థాయి లో విదేశీ ప్రతినిధులతో కలిసి సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ప్లానిటోరియం నిర్మాణ పనులకు సంబంధించి డోమ్ నిర్మిత పనులను పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ ఎక్విప్మెంట్ ఏర్పాటు తో పాటు సాంకేతిక (మెకానికల్) సంబంధ పనుల గురించి ప్లానిటోరియం నిర్మాణ రంగం లో అగ్రగణ్యులుగా పేరు గాంచిన రష్యా దేశానికి చెందిన నిపుణులతో చర్చించడం జరిగిందని వారి సూచనల మేరకు ప్లానిటోరియం ను అధునాతనం గా ఉన్నతం గా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఎక్విప్మెంట్ ఏర్పాటు పై సర్వే పూర్తి చేయడం జరిగిన నేపథ్యం లో త్వరలో



పరికరాలు అమర్చేలా చర్యలు చేపట్టాలని స్క్రీన్ ల ఏర్పాటు వంటి పనులను చేపట్టడానికి అట్టి పరికరాలను సమకూర్చుకొని ఏర్పాటు చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ రవి కుమార్ డి ఈ సంతోష్ కుమార్ ఏ ఈ లు సరిత నరేష్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నెల్లూరులో కట్టెకోలకు ఘన సన్మానం

- ఉగాది కవి సమ్మేళనంలో కవితాలాపన
- అభినందించి సత్కరించిన ఏపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి

**ఖమ్మం మార్చి 18:**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో ఘన సత్కారం లభించింది. పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్యులు మాడభూషి సంపత్ కుమార్ నేతృత్వంలో బుధవారం అధ్యయన కేంద్రంలో రెండు తెలుగు రాష్ట్రాల తెలుగువారితో పాటు, తమిళనాడు కర్ణాటక తదితర రాష్ట్రాలలోని తెలుగు కవయిత్రులు కవులతో ద్వి శతాధిక జాతీయ కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్య పాల్గొని "అమానవీయ యుద్ధాలు" శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం ఆచార్యులు సంపత్ కుమార్ నరసయ్యకు ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించగా, ఏపీ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కట్టెకోలను అభినందించి జరీ అంచు కండువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు కట్టెకోలను అభినందించారు.




# ఎంపీ రవిచంద్ర సహాయంతో సొంతగడ్డకు చేరిన శ్వేత పార్థివదేహం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హన్మకొండ వికాస్ నగర్ నివాసి, ఏన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కే.లక్మారెడ్డి-వెంకటలక్మీ దంపతుల కుమార్తె శ్వేత ఇటీవల అమెరికాలో అకాల మరణం చెందారు.ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె ఆ తర్వాత భర్త సురేష్ రెడ్డి,ఇద్దరు పిల్లలతో కలిసి కాలిఫోర్ని యాలో నివసిస్తున్నారు. భార్యాభర్తలందరు కూడా సాఫ్ట్వేర్ ఉద్యోగులు, శ్వేత గుండె పోటుకు గురై ఈనెల 8వతేదీన అకాల మృత్యువునకు లోనయ్యారు. ఆమె పార్థివదేహాన్ని సొంతగడ్డకు రప్పించేందుకు





గాను వారి సమీప బంధువు కృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహాయాన్ని కోరారు.ఆ సమయాన పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందించి విషయాన్ని హోం మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు.మంత్రి అమెరికాలోని భారత రాయబారి కార్యాలయ అధికారులను ఆదేశించడంతో శ్వేత మృతదేహం హన్మకొండ ఏన్జీవో కాలనీ రోడ్డులో ఉన్న నివాసానికి చేరింది,ఆమె అంతిమ సంస్కారం పద్మాక్షిగుట్ట సమీపాన ఉన్న శ్మశాన వాటికలో బుధవారం మధ్యాహ్నం జరిగింది.

# కొత్తపల్లికి నెల్లూరులో సన్మానం

- ఉగాది కవి సమ్మేళనంలో కవితను ఆలపించిన కృష్ణారావు

**ఖమ్మం మార్చి 18:**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, మిమిక్రీ కళాకారుడు కొత్తపల్లి కృష్ణారావును ఏపీ నెల్లూరులోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో ఘన సత్కరించారు. పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్యులు మాడభూషి సంపత్ కుమార్ నేతృత్వంలో బుధవారం అధ్యయన కేంద్రంలో రెండు తెలుగు రాష్ట్రాల తెలుగువారితో పాటు, తమిళనాడు కర్ణాటక తదితర రాష్ట్రాలలోని తెలుగు కవయిత్రులు కవులతో ద్వి శతాధిక జాతీయ కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కృష్ణారావు పాల్గొని శాంతి సౌరభం శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం ఆచార్యులు సంపత్ కుమార్ కొత్తపల్లికి ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించగా, ఏపీ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృష్ణారావును అభినందించి కండువాతో సత్కరించారు.



# అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా ఉగాది వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని 42వ డివిజన్ రంగశాయి పేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ముందస్తు తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచకం నర్సయ్య మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన పండుగలలో ఉగాది ఒకటి. చరిత్రకారుల ప్రకారం ఉగాది పండుగకు దాదాపు 2000 సంవత్సరాల చరిత్ర ఉందని, పూర్వం దక్షిణ భారతదేశాన్ని పాలించిన శాతవాహన రాజుల కాలంలో ఖగోల శాస్త్రజ్ఞులు సూర్యుడు, చంద్రుడు, గ్రహాల కదలికలను గమనిస్తూ సంవత్సరాన్ని లెక్కించే విధానాన్ని అభివృద్ధి చేశారు. ఈ గణనల ఆధారంగా చైత్రమాసం మొదటి రోజునే కొత్త సంవత్సరంగా నిర్ణయించారు. అదే ఉగాది. ఈ ఉగాది సాధారణంగా వసంత ఋతువు ప్రారంభంలో వస్తుంది. ఈ సమయంలో ప్రకృతిలో కూడా కొత్త మార్పులు కనిపిస్తాయి. చెట్లకు కొత్త ఆకులు వస్తాయి, ప్రకృతి అంతా కొత్తగా కనిపిస్తుంది. అందుకే ఉగాది ప్రకృతిలో నూతన ప్రారంభానికి సంకేతం. ఉగాది మనకు ఒక గొప్ప సందేశాన్ని చెబుతుంది. మన జీవితంలో ఆనందం, కష్టం, ఆశ్చర్యం, బాధ ఎలా ఉంటాయో, ఉగాది రోజున చేసే ఉగాది పచ్చడిలో కూడా అన్ని



రకాల రుచులు ఉంటాయి. ఇలా జీవితం కూడా అన్ని అనుభవాల కలయిక అని తెలియజేస్తుంది ఈ పండుగ. ఉగాది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు ఇది మన చరిత్ర, ఖగోల శాస్త్రం, ప్రకృతి, సంస్కృతిని కలిపే ఒక గొప్ప సాంప్రదాయం అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కె అశ్విని, ఏ నర్మద, కె దివ్యశ్రీ, అఫ్రీన్, ఏ సుస్మిత, కె గౌతమి, ఎం రమ్య, జి లీనాశ్రీ, జి బాలప్రభ, పి స్రవంతి, కె కస్తూరి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ

**ఖమ్మం, నీలగిరి వార్త, మార్చి18:**

భారతదేశపు తొలి సంపాదకులు, విలేకరుల చిత్రపటాల ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జరిగింది. టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణం జర్నలిస్టుల గౌరవానికి ప్రతీకగా నిలిచింది. చిత్రపటాల ఆవిష్కరణ అనంతరం నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, ప్రజాస్వామ్య పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. తొలి తరం జర్నలిస్టులు ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా సమాజ హితం కోసం పనిచేసిన త్యాగధనులని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్ల వారి హక్కులేనని, వాటి పరిష్కారానికి తాను కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, అంతోటి శ్రీనివాస్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, యూనియన్‌లను సమన్వయం చేస్తూ ప్రెస్ క్లబ్ ప్రతిష్టను పెంచుతున్న తీరు అభినందనీయం అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రెస్ క్లబ్ వార్షికోత్సవం, మహిళా దినోత్సవ కార్యక్రమాలు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రెస్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రెస్ క్లబ్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మోడల్ ప్రెస్ క్లబ్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తాను ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత, అత్యంత ఘనంగా ప్రెస్ క్లబ్ 24 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించామని, సీనియర్ పాత్రికేయులు



మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం, మహిళా జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం, ఈ రోజు ప్రఖ్యాత జర్నలిస్టుల చిత్రపటాలతో ప్రెస్ క్లబ్ కు వన్నె తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జె.ఎఫ్.హెచ్ 2843 జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్త,కుంభం రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి, టీబీజేఏ నగర అధ్యక్షుడు వి.ఆర్.ఎమ్. వెంకట్, కప్పల మధు, మొగిలి నాగేశ్వరరావు, నల్లా రాకేష్, వెలిగొండ వెంకట్, ఓరుగంటి కిరణ్, షేక్ మీరా, ఎర్ర రాజేంద్రప్రసాద్, చల్లగొండ సతీష్, కందరబోయిన నాగకృష్ణ, పాగ యోనా, వేములకొండ రమేష్, మామిడాల వీరబాబు, యేలిశెట్టి రామకృష్ణ, గరిపెల్లి మహేష్, పోయిలబోయిన శ్రీను, వంగ పవన్ గౌడ్, లింగాల రామ్మూర్తి గౌడ్, మద్దెల చెన్నప్ప, చిన్నంశెట్టి రాంబాబు, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్, - సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 18:**

196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పోరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్పోరేషన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పోరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రైయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ, నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని అన్నారు. నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసుకొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు. 43వ డివిజన్ పరిధిలో చేపట్టిన విధంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఆస్తుల విలువలు మరొక్కసారి పరిశీలించి ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలను మరొక్కసారి పునః పరిశీలించి వసూలు చేయాల్సిన ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో డార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అన్నారు. నీటి కనెక్షన్ ఇతర పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు వాటి మరమ్మత్తుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు మళ్లీ పూర్వపు స్థితికి రోడ్డును తీసుకువచ్చే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న గుంతలను పూడ్చి వేసినందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అధికంగా జరుగుతుందని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున సాంకేతికత ఆధారంగా వీటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను గుర్తించి జరిమానాలు వెంటనే విధించేలా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అమృత్ పథకం ద్వారా త్రాగునీటి సరఫరా పనులు, ఎస్.టి.పి. నిర్మాణం , ఖమ్మం ఖిల్లాకు రోప్ వే వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేసేందుకు రెవెన్యూ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. డంప్ యార్డ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర మేయర్




పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కార్పొరేటర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. బడ్జెట్ 2026-27 అంచనాలను సభకు నగరపాలక సంస్థ పరిపాలన అధికారి సిహెచ్. శ్రీనివాస్ వివరించారు. పన్నుల వనరుల క్రింద 50.43 కోట్లు, పన్నేతర వనరుల ద్వారా 96.94 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ ల ద్వారా 7.90 కోట్లు, మొత్తంగా 104.84 కోట్ల ఆదాయ అంచనా ఉందన్నారు. ఖర్చుల క్రింద చార్జ్ ఖర్చులు 63.44 కోట్లు, నిర్వహణ ఖర్చులు 18.03 కోట్లు, విలీన గ్రామాలు, పబ్లిక్ ఏమిటెన్స్, వార్డ్ బడ్జెట్ క్రింద 16.01 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ లు, రుణాల క్రింద 7.90 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్ క్రింద 91.02 కోట్లు గా అంచనా వేశారు. సాధారణ కౌన్సిల్ సమావేశంలో 4రూ. 74.09 కోట్లకు సంబంధించి 22 అంశాలను కౌన్సిల్ ఆమోదం కొరకు నగరపాలక సంస్థ మేనేజర్ జి. శ్రీనివాసరావు సమర్పించారు. ఇందులో 984 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, 20 మంది డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వేతనములు మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు ఇద్దరు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ వేతనం మంజూరుకు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్స్ వేతనాలు మంజూరుకు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ గౌరవ వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, ఒక తహసీల్దార్ సేవలు ఔట్ సోర్సింగ్ పద్దతిపై వినియోగించుకొనుటకు, పారిశుద్ధ్య, మల్టిపర్పస్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ప్రస్తుత వేతనానికి అదనంగా చెల్లించుటకు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఔట్ సోర్సింగ్ కార్మికుడు మల్లెపాక శివకుమార్ కుటుంబానికి పరిహారం క్రింద 2 లక్షలు చెల్లింపులు ఉన్నాయి. సమావేశంలో కార్పొరేటర్లు తీగల వంతెన నిర్మాణం ద్వారా షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ పథకాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలకు ప్రతిపక్ష కార్పొరేటర్లను పిలవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వారి విడతల వారి విచారణ త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. నగరంలో ఇఎస్ఐ ఆసుపత్రి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని, జిపిఎస్ ద్వారా పన్నుల అసెస్మెంట్ చేయాలని అన్నారు. పబ్లిక్ తాయిలెట్ల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణం తర్వాత సైడ్ మట్టి పనులు చేయట్లేదని, దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని, సదరు కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలన్నారు. కరంట్ పోల్ వేసేప్పుడు సమాచారం ఇవ్వాలని, సంబంధిత అధికారులు సమన్వయం చేయాలని తెలిపారు. నగరంలో పెయిడ్ పార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. తమ తమ డివిజన్లలో సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తెచ్చారు. త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది






- మంత్రి కొండా సురేఖ.
- దావతే ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌బి నగర్‌లోని ఏ1 ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన దావతే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా పండ్లు అందజేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం ప్రేమ, కరుణ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కొనియాడారు. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇఫ్తార్ విందు వంటి కార్యక్రమాలు పరస్పర సౌహార్దాన్ని పెంపొందిస్తూ సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని మంత్రి తెలిపారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈద్ పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందుకు కేటాయించిన నిధులను స్థానిక ఇమాములు, మౌజంలకు అందజేసి, అదేవిధంగా, తన స్వంత ఖర్చులతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు సోదరభావాన్ని చాటుకున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఈద్గాహ్‌ల అభివృద్ధికి రూ. 3 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి కొండా సురేఖకు స్థానిక కార్పొరేటర్ ఫుర్ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్డీవో సుమ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డీపీఆర్వో ఆయుబ్ అలీ, తహసీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, ముస్లిం మత పెద్దలు, మహిళలు మరియు పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగ చివరి రోజు









- మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, శ్రీ చక్రస్థానం, శ్రీ పుష్పయాగం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల చివరి రోజు ఉదయం మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ శ్రీ చక్రస్థానము, జరిగిన బుధవారం దేవాలయానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొని బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధికి కళ్యాణమండప నిర్మాణము, యాగశాల, అద్దాల మండపం నిర్మాణానికి తప్పకుండా పనులు ప్రారంభించి వచ్చే సంవత్సరం వరకు మీకు ఈ ఉత్సవాలు ఆ మండపాంలో చేసుకోవచ్చని ప్రభుత్వపరంగా అన్ని విధాల సహకరించి దేవాలయ అభివృద్ధికి తోడుపడతానని ఈ దేవాలయం ఎంతో పురాతనమైనది ఇప్పుడు పూజలు ఎంతో బాగా జరుగుతున్నాయని దేవాలయ ల అభివృద్ధి కావాలంటే వైశ్యులకు ప్రాధన్యత ఇస్తే అభివృద్ధి చెందుతదని చెప్పినారు వరంగల్లోని ఎన్నో దేవాలయాలకు అభివృద్ధి కి నిధులు సమకూర్చామని మన వేణుగోపాలస్వామి గుడి కూడా అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ జు. గా. రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు, కార్పొరేటర్ తేజస్వి శిరీష్, డివిజన్ అధ్యక్షుడు చకినాల రజినీకాంత్,కాంగ్రెస్ నాయకుడు మబ్బు ప్రవీణ్ పాల్గొన్నారు.దేవాలయ చైర్మన్ ఇరుకుల్ల రమేష్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని మంత్రి హామీ ఇచ్చినందుకు మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. సాయంత్రం శ్రీ పుష్ప యాగం కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో విశేష ప్రసాదాల వితరణ 12 రకాలు అలాగే ద్వాదశరాధన కార్యక్రమాలు జరిగినవి ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన మున్సిపల్, కార్పొరేషన్,పోలీస్ శాఖ మరియు వేణుగోపాలస్వామి పాలకమండలి మహిళా భక్త బృందం బ్రహ్మోత్సవ కమిటీకి వరంగల్ పట్టణం లోని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపినారు బ్రహ్మోత్సవాలు యాగ్నికులుగా ఉన్న రయ్యాల రాఘవాచారికి బృందానికి గోపాల చారి కి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ఆర్గనైసింగ్ సెక్రటరీ తోట నవీన్ కుమార్ కార్యదర్శి కొత్త వెంకటకృష్ణ, కోశాధికారి పబ్బ విశ్వప్రసాద్, ధర్మకర్తలు బెజుగం రజినీకాంత్, కాసుల సురేశ్ బాబు, భాగ్యలక్ష్మి, పనేష్, శ్రీనివాస్, నాగరాజు, రాజన్న సత్యనారాయణ, సతీష్,పి .శ్రీనివాస్,అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# అమానవీయమైన యుద్ధాలు



కాలం
ఆగమంటే ఆగుతుందా
యుద్ధమూ అంతే
ఆధిపత్యం
అహంకారమై తరుముతుంటే
యుద్ధం మాత్రం ఏం చేస్తుంది

ప్రపంచాన్ని
గుప్పెట్లో పెట్టుకోవాలని
నియంతల కలలు
అందుకే ఎంత వద్దనుకున్నా
యుద్ధాలు
వాటంతటవే పుట్టుకొస్తుంటాయి

నీ దేశంలో
సహజ వనరులు
అపారమైన సంపదలు ఉన్నాయంటే
అగ్ర రాజ్యానికి
బానిసగా ఊడిగం చేయాల్సిందే
కాదు కూడదు అంటే
గుడ్ల కాల్చి మీదికి విసురుతుంది

అగ్రరాజ్యాలు
ప్రపంచ శాంతిని వల్లిస్తూనే
ఉగ్రవాదాన్ని తీవ్రవాదాన్ని
ఉసిగొలుపుతున్నాయి
ద్వేషంతో
విద్వేషాన్ని రెచ్చగొడుతున్నాయి

వ్యాపార వలయంలో
యుద్ధాలు
అలలు అలలుగా ఎగసిపడుతున్నాయి
తీరం దొరకని యుద్ధాలు
రక్తపుటేరులతో
ప్రపంచ దేశాలను
స్మశాన వాటికలుగా మారుస్తున్నాయి

మతం ఇప్పుడు
యుద్ధాలకు కవచంగా మారింది
అందుకే
మతాలను బూచిగా చూపెట్టి
హితాలను కురిపిస్తున్నాయి

ప్రపంచ దేశాలలో
దోపిడి వ్యాపార సామ్రాజ్యాన్ని
విస్తరించేందుకు
అబద్ధం ఒక అస్త్రంగా మారింది
మాట వినని దేశాన్ని
అబద్ధం దోషిగా నిలబెడుతుంది

యుగయుగాలుగా
ఉగాదులు
ఎన్ని యుద్దాలను చవి చూడలేదు
వచ్చి పోతున్న ప్రతి ఉగాది
రక్తపుటేరుల్లోని
యుద్ధ క్షతగాత్రులను మోసుకెళ్తానే ఉంది

యుద్దాలను
నివారించేందుకు
ప్రపంచ దేశాలను జాగృతం చేస్తూ
ఎన్నెన్ని వసంతోత్సవాలు
శాంతి కపోతాలను ఎగరవేయలేదు

నువ్వు చెప్తే నమ్మవు కానీ
నియంతల ఏలుబడిలో
యుద్ధం ఇప్పుడు అనివార్యం
నేను యుద్ధం చేయను అంటే
సామ్రాజ్యవాదానికి సాగిలబడి
బానిసకొక్క బానిసగా పడి ఉండాల్సిందే

యుద్ధంలో పగిలిన అద్దాలు
యుద్ధం వికృత రూపాలను
ప్రతిబింబిస్తున్నాయి
ఇప్పుడు వసంతం
పగిలిన అద్దం ముక్కలను పోగేసుకుంటూ
ప్రపంచ వ్యాపార అంగట్లో పచార్లు
కొడుతుంది

వసంత కోయిల గానం సాక్షిగా
ఇప్పుడు
యుద్ధంలో వీరులు ఎవరంటే
తల్లుల చనుబాలు
తాగుతున్న పసి హృదయాలే
నవ మాసాలు మోస్తున్న వీరమాతలే

బరితెగించిన
యుద్ధానికి హద్దులు లేవు
సరిహద్దులు అంతకన్నా లేవు
అమానవీయమైన యుద్ధం
మానవత్వానికి ప్రశ్నార్థకమవుతుంది

**---- కట్టెకోల చిన నరసయ్య**

**9951260316**

# వేముల రమణ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

- ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన :-వేముల నరేష్

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 18, నీలగిరి వార్త న్యూస్:-**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేముల రమణ & నరేష్ ఆధ్వర్యంలో యర్రగుంట వి యం ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన దావతే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మలకల లక్ష్మారెడ్డి, చావా తిరుపతిరావు,గుడిమెట్ల శ్రీను, వీరబోయిన నాగేశ్వరావు, నాగరాజు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ వైస్ చైర్మన్ పూర్ణ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా పండ్లు అందజేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు,ఇఫ్తార్ విందు వంటి కార్యక్రమాలు పరస్పర సౌహార్దాన్ని పెంపొందిస్తూ సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని నరేష్ తెలిపారు, మత భేదాలు లేకుండా అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈద్ పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు,ముస్లిం మత పెద్దలు, మహిళలు మరియు పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బల్దియా ఆవరణ లో గ్రీనరీ ఉట్టిపడేలా చర్యలు

- నగర మేయర్ గుండు సుధారాణి.
- కార్పొరేషన్ కార్యాలయం లో గ్రీనరీ ఏర్పాటు పనుల పరిశీలన.
- వనిత వనం ను సుందరం గా తీర్చిదిద్దండి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గ్రీనరీ ఉట్టిపడేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం జీ డబ్ల్యు ఎం సి కార్యాలయ ఆవరణ లో కొనసాగుతున్న గ్రీనరీ పనులను త్వరలో నిర్మించనున్న ఇందిర మహిళా శక్తి భవన పనుల పురోగతిని మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా కార్యక్రమ ప్రారంభం రోజున కార్యాలయ ఆవరణ ను తన తో పాటు శాసన సభ్యులు కలెక్టర్ లు శుభ్రం చేయడం జరిగిందని ఇదే ప్రాంతాన్ని బ్యూటిఫికేషన్ గా తీర్చిదిద్దడం కోసం వాడి పాడేసిన వస్తువులతో వేస్ట్ టు పార్క్ ఏర్పాటు కోసం ప్లాన్ చేయడం జరిగిందని అట్టి ప్రాంతాన్ని సందర్శించి తగు సూచనలు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం పక్కనే ఉన్న వనిత వనం ను సందర్శించిన మేయర్ ఈ ఏరియను లోటస్ పాండ్ లాగా తయారు చేయాలని స్థానికం గా ఉన్న చెట్ల కు పెయింటింగ్స్ వేయించి ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఇందిర మహిళా శక్తి కార్యక్రమం లో



భాగం గా మెప్మా కు చెందిన ఎస్ హెచ్ జీ ల ఉత్పత్తుల అమ్మకం కోసం ఏర్పాటు చేయనున్న భవనాన్ని ఇక్కడ ఏర్పాటు చేయనున్న తరుణం లో అట్టి నిర్మాణానికి చెందిన టెండర్ ప్రక్రియను వేగవంతం గా పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చూడాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమం లో ఏం హెచ్ ఓ డా. రాజేష్ ఈ ఈ రవి కుమార్ హార్టికల్టర్ అసిస్టెంట్ లు ప్రిన్సి ప్రియాంక అనుహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు

**హైదరాబాద్,మార్చి18 నీలగిరి వార్త**

తెలుగు ప్రజలను ప్రముఖులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉభయ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త సంవత్సరంలో అంతా శుభం జరగాలని ఆకాంక్షించారు. గవర్నర్లు అబ్దుల్ నజీర్, శుక్లా, సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, విపక్ష నేతలు కెసిఆర్, జగన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ కూడా తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటినుంచిశ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. గత సంవత్సరం ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు జన్మదిన వేడుకలు స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లోకాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినారు....ఈ కార్యక్రమం లో పసుపులేటి ఉపేందర్,మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, బీసీ సెల్ గుడిబోయన వెంకన్న, వేణుగోపాల స్వామి మాజీ చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, వాకా శ్రీనాథ్,సత్యం మేస్త్రి, కొమ్మూరి నరేష్,వార్డు మెంబర్లు సామల కోటేశ్వరరావు, వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఉపాధి హామీ పథకం పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని కోనాయిగూడెం లో ఉపాధి హామీ పథకం పనులను బుధవారం పరిశీలించారు. కూలీల మస్టర్ ను పరిశీలించాడు. ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూలీలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పదకం యొక్క నిబంధనలు పాటించి కూలీ వేతనాలు పొందాలని సూచించారు. పని ప్రదేశాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూలీ అడిగిన" ప్రతీ ఒక్కరికి పని కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం పనుల వినియోగంలో జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఉండేలా ఎక్కువ మంది కూలీలు హజరైయ్యాలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ నాగేందర్. క్షేత్ర సహాయకులు తిగుళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# వల్లభపూర్ హనుమన్ మందిరానికి ఆర్థిక సహాయం

**కోటగిరి ,మార్చ్18, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని వల్లభాపూర్, గ్రామంలో కోటగిరి, హనుమాన్ మందిరానికి ఆర్థిక సహాయం చేసిన బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ కోనేరు శశాంక్ 25,000 గ్రామ కమిటీకి అందచేయ్యటం జరిగింది,గ్రామ కమిటీ సభ్యులు ఆంజనేయులు, లక్ష్మన్, దీ,సాయిలు, విట్టల్ పటేల్ గ్రామ పెద్దలు బీజేపీ పార్టీ నాయకులు కోటగిరి మండల అధ్యక్షులు ఏముల నవీన్, రుద్రూర్ మండల అధ్యక్షులు హరికృష్ణ, కార్యకర్తలు పాలుగోన్నారు.



# కోటగిరి మండలం ఎత్తొండ గ్రామంలో పశు వద్య శిబిరం

**కోటగిరి, మార్చి 18 ,నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని ఏ తొండ గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆవు ,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్వేత సూర్యకాంత్, ఉప సర్పంచ్ నవీన్, పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్, సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు భూమేష్,భాస్కర్,సతీష్ గోపాల మిత్ర తుకారాం, పశుమిత్ర రాజేశ్, నాయకులు గోపాల్, పశు పెంపకందార్లు పాల్గొన్నారు.



# జామే మస్జిద్ లొ యువకుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణం లోని ఉప్పుగడ్డ జామే మస్జిద్ లో యువత అత్యంత భక్తిశ్రద్ధలతో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఇన్ఫ్లెన్సర్ సోహెల్ ఖాన్. ఫరీద్ బాబా. ఆయన్. సమీర్.బాబా. అబుసుఫియాన్. ఫైజాన్. అంకూష్.ఇబ్రహీం. అమన్ షేక్.మరియు మహమ్మద్ అబ్దుల్ రఫీక్ నాయకత్వంలో ఈ కార్యక్రమం బుధవారం నాడు సాయంత్రం ఘనంగా ఏర్పాటు చేశారు ముస్లిం సోదరులు రోజంతా ఉపవాసం ఉన్న భక్తులందరూ ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జామే మస్జిద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, యువత సేవా మార్గంలో నడవడం తమకు గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, ముస్లిం మత పెద్దలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ రజాక్ మాజీ కో ఆప్షన్ సర్వర్ అలీ. (బాబున్) పలువురు పాల్గొన్నారు.




# నాంపల్లి 2వ అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన అక్షరభ్యాసం ఏఎల్ఎంఎస్సీ కమిటీ మీటింగ్

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన కమిటీ మీటింగ్ నిర్వహించారు అంగన్వాడి టీచర్ వనిత కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ కు సన్మానం చేశారు.వేములవాడ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు గర్భిణీలో క్రమం తప్పకుండా ఆకుకూరలు, పాలు,పండ్లు,కూరగాయలు ప్రతినెల తీసుకోని బరువు పెరగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజన మరియు అంగన్వాడి టీచర్ వివరించారు. మరియు అన్నప్రాసన అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కే వనిత ఆధ్వర్యంలో అతిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంఎస్సీ కమిటీ సుజన, ఆశా వర్కర్ శ్యామల, లావణ్య, పిల్లలు, తల్లులు, గ్రామస్తులు భూముల మల్లేశం, బొజ్జ మల్లేశం మరియు ఏఎల్ఎంఎస్సీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ**

రంజాన్ పండుగను పురస్కరించుకుని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా,స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాణూరా శ్రీనివాసులు సీఐ వీర ప్రసాద్ ఎస్ఐ ఎల్లగౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అపోహలు, వివాదాలు రాకుండా పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ముస్లిం మత పెద్దలు కూడా పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఇచట ముస్లిం నాయకులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





# కృష్ణవేణి స్కూల్స్‌లో వైభవంగా ముందస్తు ఉగాది వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ( మెయిన్ బ్రాంచ్, సరస్వతి బ్లాక్ ) లలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ముందస్తు ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై పాఠశాల పరిసరాలను అందంగా అలంకరించారు. దీంతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతం ఆయన మాట్లాడుతూ.. తెలుగు వారి తొలి పండుగ ఉగాది ప్రాముఖ్యతను, మన సంస్కృతీ సంప్రదాయాలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. కొత్త ఏడాదిలో అడుగుపెడుతున్న తరుణంలో, విద్యార్థులు తాము మొదలుపెట్టే ప్రతి పనిలోనూ విజేతలుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు తెలుగు ప్రజలందరికీ ఆయన ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో ఉగాది పచ్చడి పంపిణీ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థుల ఉత్సాహం మధ్య నిర్వహించినారు ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.







# వేములవాడ రాజన్న ఆలయంలో మహిళా సిబ్బందికి చీరల పంపిణీ ఆనవాయితీ కొనసాగింపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి, ఫోర్ క్లాస్ ఉద్యోగులకు ఆలయ ఈఓ శ్రీమతి ఎల్ రమాదేవి ఆలయం తరపున రెండు చీరలను పంపిణీ చేశారు.ప్రతి సంవత్సరం ఒకసారి నిర్వహించే ఈ కార్యక్రమం ఆలయంలో కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మహిళా సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఈఓ రమాదేవి తెలిపారు ఇచట ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు.జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతో పాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామన్నారు.కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 49 మంది మందు బాబులకు జరిమానాలు

- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 49 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా 35 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,14 మందికి ఒక్కొక్కరికి 4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి



వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పరాభవ నామ కొత్త సంవత్సరం బడ్జెట్లో ప్రభుత్వం బీసీ వర్గాలకు తీపి కబుర్లు అందించాలి!

- తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభ ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు
- కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం
- పొలాస నరేందర్ మాజీ సర్పంచ్ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం
- తెలుగు ప్రజలకు సాంప్రదాయాలకు, సంస్కృతికి,కొత్త సంకల్పాలకు పునాది ఉగాది పండుగ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వర్షాలకు,పాడిపంటలకు,ధన,ఆరోగ్య,సుఖ సంతోషాలకు ఎలాంటి లోటు రాకుండ రాష్ట్రం,సుభిక్షంగా ఉండాలి!అభ్యున్నతి, సర్వతో ముఖాభివృద్ధి సాధించాలి! పరాభవ నామ కొత్త సంవత్సరం ఉగాది పండుగను రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ప్రజలందరి జీవితాల్లోనూ కొత్త ఆశలు,మంచి సంకల్పాలు ప్రారంభం కావాలని,విలువైన కాలాన్ని మంచి ఆలోచనలతో,భక్తి,ధార్మిక కార్యాలతో, భగవంతుడి స్మరణలో గడపాలని కోరుకుంటున్నామని ఈ రోజు నూతన సం!! ఆరంభంగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆ భగవంతుడి సన్నిధిలో,కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతున్ని వేడుకుంటున్నామని రాష్ట్ర బీసీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ లు అన్నారు. మానవాళిలో నూతన ఆశయాలను అంకురింపజేసే శుభదినం ఉగాది అని,ప్రకృతిలో వసంతం కొత్త సంవత్సరంలో కొత్త చిగురులను తెచ్చినట్లే ,మనిషి కూడా పాత చేదు జ్ఞాపకాలను విడిచి పెట్టి,కొత్త పనులు ప్రారంభించడానికి ఈ రోజు అత్యంత అనువైన రోజని,ఉగాది పండుగ రోజున భగవంతుడికి పచ్చడిని నివేదించి పరాభవ నామ కొత్త సంవత్సరంలో బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉపాధి, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీ హక్కులను నెరవేర్చాలని, బీసీల ఆత్మ గౌరవాన్ని



పెంపొందించాలని, బీసీ జనాభా దామాషాన బీసీలకు రాజ్యాంగ ఫలాలు, స్వాతంత్ర్య ఫలాలు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని బడ్జెట్లో బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసి తీపి కబురు అందించాలని దేవయ్య, నరేందర్ లు ప్రభుత్వాన్ని కోరారు.

# సనుగుల పాఠశాలలోపరాభవ నామ ఉగాది పండగ ఉత్సవాలు





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాలలో ముందస్తు పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ ఉత్సవాలు ఛ్ధ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి పిల్లలకు అందిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో రంగవల్లులతో పంచాంగ శ్రవణాలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ మన తెలుగువారు అత్యంత ముఖ్యమైనది జరుపుకునేదే ఉగాది పండగ సందర్భంగా తెలుగు నూతన సంవత్సరారంభాన్ని సూచించే పర్వదినమని ఇది వసంత ఋతువు ఆరంభాన్ని సూచిస్తూ, కొత్త ఆశలు, లక్ష్యాలు మరియు సంతోషాలను తీసుకొస్తుందని ఈ పర్వదినం సందర్భంగా ప్రజలు ఇళ్లను శుభ్రపరచుకొని, రంగవల్లులు వేస్తారని పచ్చడి ఉగాది పచ్చడి తయారు చేసి, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారని ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని వివిధ అనుభవాలను ప్రతిబింబిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్ట్ అధికారిని కవిత, సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్, ఉపసర్పంచ్ శెనిగరపు స్వామి, పంచాయతీకి సెక్రెటరీ కన్నం అనిల్, ఐసిడిఎస్ సుప్రవైజర్ శంకరమ్మ, యాదగిరి ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్మ, అంగన్ వాడి ఉపాధ్యాయులు అయేషా పిల్లలు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ మురళి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎస్ ఆర్ కె కాలేజీ లో ప్రైమరీ స్కూల్ హెడమాస్టర్ అసోసియేషన్ బుధవారం రోజున జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ మురళి మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ల సమస్యలు పరిష్కారం చేయాలనీ, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ లకు మండల్ నోడల్ ఆఫీసర్ గా నియమించిలని, డిడిఓ పవర్స్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్స్ లకు ఇవ్వాలి అని, తరగతి ఒక ఉపాధ్యాయని నియమించి ప్రాథమిక చేయాలని పాఠశాలను బలోపేతం చేయాలనీ కోరడం జరిగింది. ఈ సమావేశం లో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.. పిఎస్ హెచ్ఎం జిల్లా అధ్యక్షులుగా రమేష్ కుమార్ గౌడ్, కార్యదర్శిగా డి మోహన్, ఇతర కమిటీ సభ్యులు తదితరులను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.



# వేములవాడ సుందరీకరణలో మరో అడుగు రూ 46 లక్షలతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో రోడ్డు విస్తరణ పనులకు మార్గం సుగమం
- బ్రిడ్జి నుండి టెంపుల్ వరకు కొత్త వెలుగులు: 11 మీటర్ల ఎత్తైన విద్యుత్ పోల్స్ ప్రారంభం
- వేములవాడను మోడల్ టౌన్గా తీర్చిదిద్దుతాం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న క్షేత్రమైన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, భక్తులకు మరియు స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. బుధవారం పట్టణంలోని బ్రిడ్జి నుండి ఆలయం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా, సుమారు 46 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 11 మీటర్ల ఎత్తు గల విద్యుత్ స్తంభాల పనులను ఆయన వైస్ చైర్మన్ నరాల శేఖర్ మరియు కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ పట్టణ రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. గతంలో రోడ్డు మధ్యలో ఉన్న పాత విద్యుత్ స్తంభాలు తొలగించి నూతన స్తంభాలు వేస్తామని తెలిపారు ఇచట నూతన మున్సిపల్ కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ నేతలు అధికారులు సెస్ సిబ్బంది తదితరులు ఉన్నారు







# నాంపల్లి లో 5 వ వార్డ్ కౌన్సలర్ వాసలా లావణ్య డాక్టర్ శ్రీనివాస్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ నాంపల్లి లో 5 వ వార్డ్ కౌన్సలర్ వాసలా లావణ్య శ్రీనివాస్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు ఇందులో చిన్నా శ్రీనివాస్ అనిల్ పాల్గొన్నారు వారికి వారి కుటుంబానికి అల్లహ్ ఆశీసులు ఏళ్ళ వెలలా ఉండాలి అని ముస్లిం సోదరుల తరుపన అల్లహ్ తాళ వాళ్లకు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాము అని తెలిపారు ఇచట ముస్లిం నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









# అనంతపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టికాల కార్యక్రమం

- ముఖ్య అతిథిగా సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి లో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టికాల కార్యక్రమాన్ని ప్రారంభించినారు పాడి రైతులు యొక్క పశువుకి గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాదికారులు డా. రాహుల్, అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ మౌనిక పశువైద్య సిబ్బంది బాలకృష్ణ అజయ్ గోపాలమిత్ర సూపర్వైజర్ గణేష్ అజయ్ మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అధిక లోడ్ లారీలతో రహదారికి ముప్పు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఇసుక లారీలు అధిక లోడు వేసి ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.వి శివప్రసాద్ అన్నారు కొవ్వూరు ఆర్ టి ఓ కార్యాలయంలో , కొవ్వూరు మరియు నిడదవోలు నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్‌లు కేటాయించబడిన యాజమాన్య సభ్యులతో బుధవారం ఆర్టీఓ శివప్రసాద్ సమావేశం నిర్వహించారు ఇసుక రవాణా వాహనాల్లో అధిక లోడ్ తీసుకెళ్లడం గురించి వారికి అవగాహన కల్పించారు సామర్థ్యానికి మించి లోడుతో లారీల వల్ల రోడ్లు వంతెనలు దెబ్బతింటున్నాయని పరిమితికి మించి ఇసుకలోడు వేయకూడదని నిబంధనలు పాటించాలని అధిక లోడు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు ఇసుక రవాణా వాహనాల్లో అధిక లోడ్లు తీసుకొని వెళ్ళే విషయంలో రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ ప్రవీణ ఇసుక రీచ్ యజమాన సభ్యులు పాల్గొన్నారు.



# తాళ్లరేవులో జోరు వాన

**తాళ్లరేవు, మార్చి 18 నీలగిరి వార్తా ప్రతినిధి**

మండల కేంద్రంమైన తాళ్లరేవులో బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం పూర్తిగా చల్లబడింది. నల్లటి మేఘాలు అమ్ముకుని ఉరుములతో కూడిన వర్షం కురిసింది. దాదాపు అరగంట పాటు వర్షంతో ప్రధాన రహదారులన్నీ నీటితో నిండిపోయాయి. అయితే తాళ్ళరేవు చుట్టుపక్కల ఈ వర్ష ప్రభావం లేకపోవడం విశేషం. తీవ్ర ఎండలు వేడితో సతమతమవుతున్న ప్రజలకు ఇది ఒక ఆటవిడుపులా అయ్యింది. సాయంత్రం వరకు వాతావరణం చల్లగా ఉండడంతో ప్రజలు ఉపశమనం పొందారు.



# నేడు వీరేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

**ఐ.పోలవరం, మార్చి 18 నీలగిరి వార్తా ప్రతినిధి**

నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 19 న ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు,సహాయ కమీషనర్ కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ బుధవారం తెలిపారు.ఆలయ అర్చకులు, పురోహితులు పంచాగాల కు ప్రత్యేక పూజలు అనంతరం యానాం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ నాగాభట్ల సుబ్రహ్మణ్య శర్మ చే నూతన తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర రాశి ఫలాలు, కందాయ ఫలాలు, పాడి, పంటలు పరిస్థితులు గురించి భక్తులకు వివరిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుండి కార్యక్రమం ఉంటుందని అనంతరం పంచాంగాల వితరణ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొనాలని కోరారు.



# తాడేపల్లిగూడెం బీజేపీ యువమోర్చా అధ్యక్షుడిగా కంచర్ల రాజా

**తాడేపల్లిగూడెం మార్చి 18 నీలగిరి వార్తా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కంచర్ల ఫౌండేషన్ అధినేత పాతూరు 12వార్డ్ ఇంచార్జి కంచెర్ల రాజా తాడేపల్లిగూడెం బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గత ఏడు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో విశేషమైన సేవలు అందించారు అదేవిధంగా పట్టణంలోని పలు సేవా కార్యక్రమాలు మెడికల్ క్యాంపులు, బ్లడ్ క్యాంపులు , అనాధలు మరణిస్తే వారికి దహన సంస్కారాలు చేయడం వంటి సేవలు ప్రజలకు అందించారు పార్టీపరంగాను ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉండి అనేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు చేసిన సేవలను గుర్తించి పార్టీ ఈ పదవి ఇచ్చినందుకు గూడెం బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీకి పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతిష్టాత్మక మైన దివ్యాంగ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని చేపట్టారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా అమలు చేస్తున్న "దివ్యాంగ శక్తి పథకం" కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ప్రత్యేక ఆర్టీసీ బస్సును దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని బుధవారంశాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, స్వయంగా బస్సును నడిపారు. వారికి ఉచిత టికెట్ అందజేశారు. అనంతరం కొవ్వూరు ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి భోజనం చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, సౌకర్యాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు మరింత సౌకర్యవంతమైన, సులభమైన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ ఆళ్ల హరిబాబు, జనసేన ఇంచార్జ్ , టీవీ రామరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని, దాయన రామకృష్ణ, ఆరికరేవుల సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్ , కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఊనగట్ల సొసైటీ అధ్యక్షులు బొల్లిన నాగేంద్ర దొంగ రామకృష్ణ, కాకర్ల సత్యేంద్ర, ఏఎంసీ డైరెక్టర్ జొన్నా బాలకృష్ణ, , బొడ్డు కేశవ, , ఉప్పులూరి చిరంజీవి, జనసేన పార్టీ కొవ్వూరు పట్టణమహిళా అధ్యక్షురాలు కె నవ్య మునుకోటి శ్రీనివాస్, భావన రాజేష్ గురజాల సురేష్, వట్టికూటి వెంకటేశ్వరరావు, వేల్పూరి శ్రీనివాస్, వరిగేటి కాంతరాజు, కొక్కిరిపాటి వెంకటేష్, బొబ్బిలి పెరరాజు, మున్సిపల్ కమిషనర్, సిహెచ్ వెంకటేశ్వర్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం నాయక్ ఎంపీడీవో వి రమణ కూటమి నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగుల శక్తి పథకాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం మార్చి 18 నీలగిరి వార్తా ప్రతినిధి**

సాటి మనుషులుగా దివ్యాంగులను ఆదరించడం, వారి సంక్షేమానికి కృషి చేయడం, ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండులో బుధవారం "దివ్యాంగుల శక్తి" పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పథకంతో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు.దివ్యంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారి కష్టనష్టాలని అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం, పెద్ద తాడేపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు భూమి శ్రీనివాస్ పిల్లల చదువుల నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సొంత నిధులు రూ.10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటన్నిటిలోకి అత్యంత మానవీయ పథకంగా ఆయన అభివర్ణించారు. సాటి మనుషులతో కలిసి జీవనం సాగించేందుకు దివ్యాంగులకు అవసరమైన తోడ్పాటు అందించవలసిన బాధ్యత ప్రభుత్వంతోపాటు, సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్ తాడేపల్లిగూడెం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గంలో అన్ని రోడ్లు ధ్వంసం అయ్యాయని, బస్సులు, ఆటోలు, వాహనాలు తిరగలేని దారుణ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ పరిస్థితిలో ఎమ్మెల్యేగా ఎన్నికైన మరుక్షణం నుంచి రోడ్ల నిర్మాణానికి అహర్నిశలు శ్రమించారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకొరత ఉన్నప్పటికీ, పట్టుదలతో నిధులు సాధించారని అన్నారు. శాసన సభలో అనేక పర్యాయాలు తాడేపల్లి గూడెం నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించి, నిధులు సాధించారని అన్నారు. నిస్వార్ధంగా,నిజాయితీతో అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ కు ప్రతి ఒక్కరు అండదండలు అందించాలని తాతాజీ అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, ఆర్టీసీ డిఎం ధనమ్మ, స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జునరావు,బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఆకాశపు స్వామి,వర్తనపల్లి కాశి, బొలిశెట్టి రాజేష్, తోటరాజ, పుల్లా బాబి, కిలపర్తి వెంకట్రావు, చాపల రమేష్, వాడపల్లి సుబ్బరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, దినేష్ యాదవ్, మద్దాల మణికుమార్,పసల కొండ,గొర్రెల శ్రీధర్, దువ్వ శ్రీనివాస్, పై బోయిన రఘు, పై బోయిన వెంకటరమణయ్య, బేతిన గిరి, అబ్బో, గడ్డం నాని,నల్లగంచి రాంబాబు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# వీరేశ్వర స్వామి ఆలయ జీర్ణోదరణ

- శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు చొరవతో ఆలయ పునః నిర్మాణం.
- చరిత్రలో నిలిచిపోయేలా రాతి కట్టడం- ప్రభుత్వం నుండి ఇప్పటికే రు 4 కోట్లు మంజూరు.
- భక్తులను భాగస్వామ్యం చేస్తూ నిధులు సమీకరణ.- దైవ కార్యక్రమానికి సహకరించాలని పిలుపు.






**ఐ.పోలవరం, మార్చి, నీలగిరి వార్తా ప్రతినిధి**

అత్యంత మహిమాన్వితమైన పరమ పవిత్ర మైన పుణ్యక్షేత్రం. కోనసీమ ప్రాంతంలో అతిపెద్ద శైవ క్షేత్రం మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారు నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్నారు.వివాహం ఆలస్యం అవుతున్న యువతి యువకులుఇక్కడ స్వామి వారికి కల్యాణం జరిపిస్తే అతి శీఘ్రముగా వివాహం జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ప్రతి రోజు భక్తులు వివిధ రకాల సంకల్పంతో స్వామి వారికి కళ్యాణం జరిపించికొని మొక్కులు తీర్చుకొంటు ఉంటారు.దేశం నలుమూలల నుండి కొన్ని వందల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరిస్తూ ఉంటారు. ఈ ఆలయం పునః నిర్మాణం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కొద్దిపాటి వర్షాలకు ఆలయం ముంపునకు గురవుతొంది వర్షం నీరు గర్భాలయంలో చేరిన సందర్భాలు చాలా ఉన్నాయి. సున్నపు కట్టుబడి కావడం భారీ వర్షాలకు ఆలయ స్లాబ్ నుండి నీరు లీక్ అవ్వడంతో విద్యుత్ షాట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలకు గురికావడం జరుగుతున్నాయి. ఆలయం లోతట్టు ప్రాంతం కావడంతో భక్తులు తరచు తీవ్ర ఇబ్బందులకు గురవ్వుతున్నారు.దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్య ముమ్మిడివరం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ స్వామి వారిపై అపారమైన భక్తి కలిగిన దాట్ల సుబ్బరాజు చొరవతో పునః నిర్మాణానికి శ్రీకారం చుట్టుకుంది. ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రభుత్వం నుండి రు 4 కోట్లు మంజూరు అయ్యేలా చేశారు.చరిత్ర నిలిచిపోయేలా ఆలయాన్ని రాతి కట్టడంతో నిర్మించాలని సంకల్పం చేశారు.అందుకు సంబంధించి పనులు వేగవంతం చేసారు. జీర్ణోదరణ కార్యక్రమం: నిర్మాణ పనుల్లో ఈనెల 20 వతేది ఉదయం గం 10:14 ని శైవాగమ పండితులు ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ ఆధ్వర్యంలో జీర్ణోదరణ కార్యక్రమం చేయనున్నారు. దర్శనాలు, అభిషేకాలు: ఆలయ పునః నిర్మాణ పనుల్లో భాగంగా నిత్యం స్వామి వారికి జరిగే సేవలలో భక్తుల సౌకర్యార్థం స్వల్ప మార్పులు చేశారు. అర్చకులు స్వామి వారికి జరిపే నిత్య ఆర్చన అనంతరం పంచామృతాభిషేకం, అలాగే ఉదయం గం 08:00 లోపు రు 50 టికెట్ అభిషేకం ఒక బ్యాచ్ గా జరపాలని నిర్ణయించారు. స్క్రీన్ లో లోకల్ లైవ్ దర్శనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగవం తంగా జరగాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మార్పులు గమనించి భక్తులు సహకరించా లని కోరారు.నిత్య కళ్యాణం యధావిధిగా జరుగుతుందని అందులో ఎటువంటి మార్పులు లేవన్నారు. కల్యాణం నమోదు చేసుకొని ప్రత్యక్షంగా పాల్గొనవచ్చుని సూచించారు.టెండర్లు ఆహ్వానించారు ఆలయాల నిర్మాణ రంగంలో విశేష అనుభవం కలిగిన కాంట్రాక్టురు రవీంద్ర చే పనులు ప్రారంభం చేస్తున్నారు. మార్టూరు లో ఉన్న రాతి శిలలను పరిశీలించారు. ఇందుకు సంబంధించి ఇటీవల రాతి పూజ చేసి ప్రారంభించారు. 2027 లో పుష్కరాలు కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని ఈలోపు నిర్మాణం పూర్తి కావాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని శాసన సభ్యులు ఆదేశించారు.భక్తుల సహకారం అవసరం: దైవ సంబంధిత నిర్మాణ కార్యక్రమంలో భక్తులను కూడా భాగస్వామ్యం చేస్తూ నిర్మాణానికి సహకరించాలని చైర్మన్, ధర్మ కర్త మండలి దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ కోరారు.